**జర్నలిస్టులు కావలెను**

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక
గత 15 సంవత్సరాలుగా పత్రికా
రంగంలో ప్రత్యేక గుర్తింపు
కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన
పత్రికలో పనిచేసేందుకు
ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు
కావలెను.



APTEL /25/A2478

# క్రైం కౌంటర్


webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

**గుంటూరు** సంపుటి : 02 సంచిక : 251 గురువారం 21- 05 - 2026 పేజిలు : 4 వెల. 2/-










**ఈ నెల 23 వ తేదీన అనగా శనివారం రోజున పల్నాడు జిల్లా క్రోసూరు మండలం లో క్రైమ్ కౌంటర్ దిన పత్రిక ఎడిటర్ మరియు CEO గారైన గౌరవ కటికల వర ప్రసాద్ గారి గృహం నందు జరుగనున్న వారి ప్రియతమ తండ్రి కీ. శే. కటికల నాగయ్య గారి పెద్ద ఖర్మ కార్యక్రమం జరుగును కావున పాత్రికేయులు అందరం ఈ కార్యక్రమానికి వచ్చి వారి కుటుంబాన్ని దర్శించి మీ వెనుక మేమున్నాము అని ధైర్యం చెప్పి వారికి వారి కుటుంబానికి ఓదార్పు అందిద్దాం మరియు కీ. శే. కటికల నాగయ్య గారి పవిత్ర ఆత్మకు నివాళులర్పిద్దాం.**

## కష్ట కాలం లో వెంట వచ్చి నిలబడేవాడే నిజమైన స్నేహితుడు....

# ఏపీకి భారీ పారిశ్రామిక వరం.




**ఢిల్లీ, మే 21 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** : ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రప్రభుత్వం భారీ పారిశ్రామిక ప్రాజెక్టును ప్రకటించింది. రాష్ట్రంలో రూ.30,000 కోట్ల వ్యయంతో మెగా షిప్ బిల్డింగ్ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర నౌకాశాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ వెల్లడించారు. ఈ నెల్లోనే ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం అధికారిక ఆమోదం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. దుగరాజపట్నం వద్ద ఈ మెగా నౌకా నిర్మాణ క్లస్టర్‌ను ఏర్పాటు చేయడానికి కసరత్తు జరుగుతోంది. తిరుపతి, నెల్లూరు జిల్లాల సరిహద్దు ప్రాంతంలో విస్తరించనున్న ఈ ప్రాజెక్టు కోసం సుమారు 3,488 ఎకరాల భూమిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేటాయించనుంది. ఈ క్లస్టర్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే దేశంలోనే అతిపెద్ద నౌకా నిర్మాణ కేంద్రంగా ఏపీ నిలిచే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. నౌకల తయారీతో పాటు భారీ స్థాయిలో షిప్ రిపేర్, మెయింటెనెన్స్ సదుపాయాలు కూడా ఇందులో ఏర్పాటు కానున్నాయి.

ఏపీలో సరికొత్త పారిశ్రామిక విప్లవంఈ ప్రాజెక్టుతో ఏపీలో సరికొత్త పారిశ్రామిక విప్లవం ప్రారంభమవుతుందని అంచనా వేస్తున్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా 30 వేల మందికి పైగా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంది. ముఖ్యంగా స్టీల్, మెరైన్ ఇంజనీరింగ్, విడిభాగాల తయారీ, పోర్ట్ లాజిస్టిక్స్ రంగాల్లో వందలాది అనుబంధ పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చే అవకాశముంది. అంతర్జాతీయ నౌకాయాన సంస్థలు కూడా ఈ క్లస్టర్ వైపు ఆకర్షితమయ్యే అవకాశముందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. భారీ విదేశీ పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉండటంతో ఏపీ పారిశ్రామిక రంగానికి ఇది కీలక మలుపుగా మారనుంది. సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రతిపాదించిన 'పోర్ట్ ఆధారిత వృద్ధి' ఆలోచనలకు ఈ ప్రాజెక్టు పెద్ద ఊతమివ్వనుంది. తీర ప్రాంతాలను కేంద్రంగా చేసుకుని పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేయాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఇది బలాన్నిస్తుంది.

నౌకాశ్రయ, సముద్ర పారిశ్రామిక రంగంలో కీలక హబ్.. అలాగే రాష్ట్ర విభజన చట్టంలో భాగంగా ప్రతిపాదించిన దుగరాజపట్నం పోర్టు ప్రాజెక్టుకు బదులుగా మరింత భారీ స్థాయిలో ఈ మెగా షిప్ బిల్డింగ్ క్లస్టర్‌ను అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం విశేషం. 2047

2లో



## పశ్చిమాసియా సంక్షోభ ప్రభావాలపై
# కేంద్ర కేబినెట్ కీలక చర్చ

**ఢిల్లీ, మే 21 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన సాయంత్రం 5 గంటలకు కేంద్ర మంత్రిమండలి సమావేశం ప్రారంభమైంది. అయితే, 11 నెలల తర్వాత కేంద్ర కేబినెట్ సమావేశమైంది. జూన్ 9వ తేదీకి మోదీ ప్రభుత్వం రెండేళ్ల పూర్తి చేసుకుంటున్న విషయం తెలిసిందే. కేంద్ర కేబినెట్ సమావేశంలో ప్రధానంగా దేశంలోని ప్రస్తుత పరిస్థితులు, ప్రభుత్వ పనితీరు, అభివృద్ధి కార్యక్రమాల అమలు, అంతర్జాతీయ పరిణామాలపై విస్తృతంగా చర్చిస్తున్నారు. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పురోగతిపై సమీక్షిస్తున్నారు. ముఖ్యంగా ప్రజలకు చేరుతున్న సేవలు, వివిధ పథకాల అమలు స్థితి, కేంద్ర ప్రభుత్వ నిర్ణయాల ప్రభావంపై మంత్రులతో ప్రధాని మోదీ

2లో


గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్నక్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

# ఏపీకి భారీ పారిశ్రామిక వరం.

నాటికి భారత్‌ను ప్రపంచ నౌకా నిర్మాణ రంగంలో టాప్–5 దేశాల్లో ఒకటిగా నిలపాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా ఈ అడుగు వేస్తోంది. ఈ ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్ దేశ నౌకాశ్రయ, సముద్ర పారిశ్రామిక రంగంలో కీలక హబ్‌గా ఎదిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# దళిత వ్యతిరేకి జగన్ ఎడ్లూరి నరసింహారావు

**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** పల్నాడు జిల్లా పెదకూరపాడు మండల కేంద్రంలో వైసీపీ వేధింపుల కారణంగా మృతి చెందిన డాక్టర్ సుధాకర్ సంస్మరణ సభ గురువారం పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు ఎడ్లూరి నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెదకూరపాడు ఐదు మండలాల నుండి భారీ ఎత్తున ఎస్సీ నాయకులు పాల్గొన్నారు. ముందుగా
డాక్టర్ సుధాకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు నాయకులు. ఈ సందర్భంగా పెదకూరపాడు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎడ్లూరి నరసింహారావు మాట్లాడుతూ
దళితుల వ్యతిరేకి జగన్ గతంలో దళితుల పై అరాచకాలకు పాల్పడ్డారన్నారు. హాస్పిటల్ లో వైసిపి ప్రభుత్వం వైఫల్యాన్ని ప్రశ్నించినందుకు డాక్టర్ సుధాకర్ పై ఏదింపులకు గురి చేశారని తెలియజేశారు.
జగన్ దళితుల పై హత్యలను ప్రోత్సహిస్తున్నారన్న ఎడ్లూరి. దళితులను ఓటు బ్యాంకుగా వాడుకుని వారి పై దాడులు,హత్యలకు గురి చేసిన జగన్ ను దళితులు నమ్మే పరిస్థితుల్లో లేరన్న నరసింహారావు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఎస్సీ సెల్ యువ నాయకులు బొంత కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు



గుడిపూడి బాబురావు, గోగులపాటి కోటేశ్వరరావు, మిలటరీ వెంకటేశ్వర్లు, నందిగాం ఆశీర్వాదం, కంచర్ల సుధాకర్, పాటిబండ్ల రత్తయ్య, పాటిబండ్ల యోహాను, జంగాల ప్రసాద్, జంగాల కమలేష్, తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమాసియా సంక్షోభ ప్రభావాలపై కేంద్ర కేబినెట్ కీలక చర్చ

మాట్లాడుతున్నారు. అలాగే దేశవ్యాప్తంగా కొనసాగుతున్న మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల పురోగతిపై కూడా సమీక్షించనున్నారు. రహదారులు, రైల్వేలు, పోర్టులు, విమానాశ్రయాలు, పారిశ్రామిక కారిడార్లు వంటి కీలక ప్రాజెక్టుల అమలు వేగం, పెట్టుబడుల పరిస్థితి, భవిష్యత్తు కార్యాచరణపై మంత్రివర్గంతో ప్రధాని చర్చించనున్నారు. అంతర్జాతీయంగా ఉద్రిక్తతలకు దారితీస్తున్న పశ్చిమాసియా సంక్షోభంపై కూడా ఈ సమావేశంలో ప్రధానంగా చర్చిస్తున్నారు. పశ్చిమాసియా ప్రాంతంలోని పరిస్థితులు భారత ఆర్థిక వ్యవస్థపై చూపే ప్రభావం, చమురు ధరల మార్పులు, వాణిజ్యంపై పడే ప్రభావం వంటి అంశాలను ప్రధాని మోదీ సమీక్షిస్తున్నారు. వివిధ మంత్రిత్వ శాఖల పనితీరు, తీసుకున్న నిర్ణయాలు, రాబోయే రోజుల కార్యాచరణపై కూడా ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. కేంద్ర మంత్రులు తమ శాఖలకు సంబంధించిన పురోగతి నివేదికలను ప్రధాని ముందు ఉంచినట్లు సమాచారం. ఈ సమావేశంలో భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలు, పెట్టుబడుల ప్రోత్సాహం, ఆర్థిక వృద్ధి, సంక్షేమ కార్యక్రమాల మరింత సమర్థవంతమైన అమలుపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశముంది.

# గుంటూరులో నూతనంగా ఫ్లేవర్స్ ఆఫ్ గుంటూరు రెస్టారెంట్





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు గుంటూరు అర్బన్ :** గురువారం గుంటూరు లోని చంద్రమౌళి నగర్ లో పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు రాయపాటి అమృత రావు నూతనంగా ఏర్పాటుచేసిన ఫ్లేవర్స్ ఆఫ్ గుంటూరు నూతన రెస్టారెంట్ ను పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యాపారం మంచిగా అభివృద్ధి లోకి రావాలని కోరుకొని అమృత రావుకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు సీనియర్ నాయకులు రాయపాటి శ్రీనివాసరావు , టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు భాష్యం రామకృష్ణ , గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు నీటి అవసరాలకు శంకర్రావు ఆఫీసే దిక్కు



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు క్రోసూర్ న్యూస్ :** క్రోసూరు గ్రామంలో నిరుపేదలకు నీటి కరువు తీరుస్తున్న పెదకూరపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే శంకర్రావు . కోసూరు గ్రామంలో శంకర్రావు కార్యాలయం పక్కన దరిదాపు 100 కుటుంబాలు బేడా బుడిగజంగాలు నివాసం ఉంటున్నాయి వేసవికాలం కావడంతో బేడ బుడగ జంగాలకు వాడకపు నీరు కరువైంది . ఈ దిక్కు తోచని పరిస్థితుల్లో శంకర్రావు కార్యాలయంలోని బోరు వాటర్ దిక్కయింది. బేడ బుడగ జంగాలు ఈ నీరు బిందెలకు నింపుకొని తమ నీటి అవసరాలు తీర్చుకుంటున్నారు. శంకరాకు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామ సర్వేయర్ ను గ్రామ రెవెన్యూ అధికారిని ప్రభుత్వ విధుల నుండి తొలగించాలి.... వైసిపి నాయకులు.

**క్రోసూరు న్యూస్** పెదకూరపాడు నియోజకవర్గము అచ్చంపేట మండలం కోనూరు గ్రామ సర్వేయర్ కిరణ్ కుమార్. గ్రామ రెవెన్యూ అధికారి వెంకయ్య ను పల్నాడు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంజన సిన్హా సస్పెండ్ చేయడం కాదు వారిని ప్రభుత్వ విధుల నుండి శాశ్వతంగా తొలగించాలని ఎస్సీ విభాగం మాజీ రాష్ట్ర కార్యదర్శి గార్లపాటి దాసు ఎస్సీ విభాగం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ చిలక శ్రీకాంత్ డిమాండ్ చేసినారు. గురువారం క్రోసూరు లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోనూరులో వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష రీసర్వేలో భూమి కొలతలకు రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేర్పులకు పెద్ద మొత్తంలో లంచాలు తీసుకోవడం ఒక్క కోనూరు గ్రామంలోనే కాకుండా పల్నాడు జిల్లా మొత్తం ఇదే పరిస్థితి ఉందన్నారు. రెవెన్యూ శాఖలో పని చేస్తున్న గ్రామ రెవెన్యూ అధికారి నుండి మండల రెవెన్యూ అధికారి వరకు లంచం ఇవ్వనిదే వారు ప్రజలకు పనిచేయరన్నారు. గత రెండు సంవత్సరముల నుండి ప్రతి సోమవారం పీజిఆర్ఎస్ లో దరఖాస్తు చేసుకున్న కింద స్థాయిలో పని కావడం లేదన్నారు. ఎస్సీ. ఎస్టీ. బీసీ. మైనార్టీలను అధికారులు సస్పెండ్ చేస్తారు. రెవెన్యూ శాఖలో కూడా కుల వివక్ష ఉందన్నారు. కమ్మ. రెడ్డి. కాపు వీళ్లను మాత్రం అధికారులు సస్పెండ్ చేయరు. వీళ్లను మాత్రం స్థానిక ఎమ్మెల్యే. స్థానిక ఎంపీ కాపాడుతుంటారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రెవెన్యూ శాఖలో



పనిచేస్తున్న వారి ఆదాయము సంవత్సరం సంవత్సరం పెరుగుతూనే ఉన్నది అని అన్నారు. ప్రతి సంవత్సరం జనవరి 31 వ తారీకున వాళ్ల బ్యాంకు ఖాతాలు ఆదాయమును జిల్లా కలెక్టర్ పరిశీలించి అవినీతి ఆదాయం ఉన్న వారిని ఉద్యోగ బాధ్యతల నుండి శాశ్వతముగా తొలగించాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో క్రోసూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పెరుమళ్ళపల్లి కోటయ్య. మండల ఎస్సీ విభాగం అధ్యక్షులు దుగ్గి చినబాబు. క్రోసూరు ఎంపీటీసీ చిలక ప్రసన్న రవికుమార్. దొడ్లేరు ఎంపీటీసీ కంభంపాటి నాగయ్య. నాయకులు చిలక భాస్కర రావు పాల్గొన్నారు

# 20 మండలాల్లో "డేంజర్ కేటగిరీ"

## : బాపట్ల జిల్లాకు వాతావరణ శాఖ హెచ్చరిక




**తేది 21 మే 2026 . (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** అధిక ఉష్ణోగ్రత దృష్ట్యా 20 మండలాలను డేంజర్ కేటగిరీ లో చేర్చినట్లుగా బాపట్ల జిల్లాకు వాతావరణ శాఖ హెచ్చరించింది. తదుపరి 5 రోజులు 41లీజ – 54లీజ ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉందని తెలియచేస్తూ క్రింది వివరించిన మండలాలను డేంజర్ కేటగిరీ లో చేర్చినట్లుగా ముందస్తు హెచ్చరిక ఇచ్చారు. "డేంజర్ కేటగిరీ" లో నున్న మండలాలు : అమృతలూరు, కారంచేడు, యద్దనపూడి, బాపట్ల, నగరం, వేటపాలెం, మార్టూరు, పిట్టలవానిపాలెం, చుండూరు, కొల్లూరు, ఇంకొల్లు, రేపల్లె, వేమూరు, చెరుకుపల్లి, భట్టిప్రోలు, కర్లపాలెం, నిజాంపట్నం, చినగంజాం, చీరాల, పర్చూరు. అదే సమయంలో జిల్లాలో తదుపరి 5 రోజులకు వర్షం రాదు అని వాతావరణ శాఖ తెలిపింది. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మధ్యాహ్నం 12 నుండి 3 గంటల మధ్య బయటకు రాకుండా జాగ్రత్త పడాలని, వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, తరచూ మంచినీరు, మజ్జిగ, కొబ్బరినీళ్లు తీసుకోవాలని ప్రజలకు సూచనలు ఇస్తూ స్వంత వైద్యం విడిచి వైద్యులను సంప్రదించాలని వాతావరణ శాఖ హెచ్చరించింది.

# జనగణనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు :కలెక్టర్ హెచ్చరిక



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట. (ప్రతినిధి: జి.ఎం.కె. గాంధీ)–** జిల్లాలో జరుగుతున్న జనగణన కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ సంజన సింహ ఆదేశించారు. జనగణన పురోగతిపై అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఇండ్ల గణన కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని సూచించారు.ప్రగతి చూపించని అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటివరకు 70 శాతం కన్నా తక్కువగా గణన పూర్తి చేసిన అధికారులు అందుకు గల కారణాలను తెలియజేసి,శుక్రవారం లోగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. తహసీల్దార్లు ఇండ్ల గణన సమయంలో అనేక ఇళ్లు తాళం వేసి ఉన్నాయని సమస్యను ప్రస్తావించగా దానిపై స్పందించిన కలెక్టర్ తాళం వేసిన ఇళ్ల యజమానుల ఫోన్ నెంబర్లు పక్కవారిని అడిగి సేకరించి ఫోన్ ద్వారా వివరాలు నమోదు చేయాలని సూచించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ జనగణన ప్రక్రియ ఆలస్యం కాకుండా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ప్రత్యేక అధికారులందరూ వచ్చే వారం తమ మండలాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించాలని కనీసం మూడు రోజుల పాటు గ్రామాల్లో పరిశీలనలు నిర్వహించాలని సూచించారు. యాదృచ్ఛికంగా ఖాళీ ఇళ్లు,తాళం వేసిన ఇళ్లను స్వయంగా పరిశీలించి గణన సక్రమంగా జరుగుతోందో లేదో నిర్ధారించాలన్నారు.అలాగే తహసీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు గణన సిబ్బందిని సమన్వయం చేసుకొని పని చేయాలని సూచించారు. గ్రామాల్లో ఇంకా జనాభా గణనలో లోటుపాట్లు ఉన్నాయని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వ నిధులు జనాభా ఆధారంగా విడుదలవుతాయని అందువల్ల ఒక్క కుటుంబం కూడా మిగలకుండా గణన పూర్తిచేయాలని తెలిపారు.తాళం వేసిన ఇళ్లన్నింటినీ మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన చోట జనాభా నమోదు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గణన పరిధిలో కనీసం 25 నుంచి 50 ఇళ్ల వరకు తిరిగి పరిశీలించాలని సూచించారు. ఖాళీ ఇళ్లు,తాళం వేసిన ఇళ్ల పరిశీలనను అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని పని చేయాలని అధికారులకు తెలిపారు.

# నిరుపేదలకు అండగా మండవ చారిటబుల్ ట్రస్ట్





**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి పులిమెల మాణిక్యం** పల్నాడు జిల్లా,దుర్గి మండలంలోని కంచరగుంట గ్రామం ఎస్సీ కాలనీలో రవి అనే వ్యక్తి గత 15 రోజులు క్రితం కరెంట్ షాక్ తగిలి శరీరం కాలిపోయింది.వెంటనే విద్యుత్ శాఖ అధికారులు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స చేయించగా పరిస్థితి కొంచెం మెరుగుపడింది. కానీ తన కుటుంబాన్ని తానే కష్టపడి కుటుంబ అవసరాలను గతంలో తీర్చేవాడు,అనుకోని సంఘటన వల్ల కరెంట్ షాక్ తగలడం వల్ల వారి కుటుంబానికి ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం గమనించిన మండవ చారిటబుల్ ట్రస్ట్ వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని 20వ తారీకు సాయంత్రం మండవ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మండవ రవి,వారి సహాయ బృందంతో కలిసి పదివేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు.అదే కాలనీలో 28 సంవత్సరాల యువకుడు కాళ్లు చేతులు పడిపోయి గత రెండు సంవత్సరాలుగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ యువకుడికి ఆర్థిక సహాయంగా 25 వేల రూపాయలను అందజేశారు.అలాగే భవిష్యత్తులో ఆరోగ్య సమస్యల నిమిత్తం ఎటువంటి అవసరం వచ్చిన ఆయన నేరుగా కలిసి లేదా ఫోన్ ద్వారా మాట్లాడితే వెంటనే స్పందిస్తానని మండవ రవి మాటిచ్చారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ మండవ చారిటబుల్ ట్రస్ట్ అనేది ఆర్థికంగా వెనుకబడిన అణగారిన వర్గాల ప్రజలకు వెలుగులు నింపే కాంతి దీపం కావాలని అవ్వాలని తల్లి కానీ తండ్రి గాని చనిపోయి ఉండి బాగా చదువుకునే సామర్థ్యం ఉన్న చదువుకోలేని పరిస్థితులలో ఉన్న విద్యార్థులకు మండల చారిటబుల్ ట్రస్ట్ ఎప్పుడు వెన్నంటి ఉంది ముందుకు నడిపిస్తుందని మండవా చారిటబుల్ ట్రస్ట్ ముఖ్య ఉద్దేశం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు తమ సహాయాన్ని అందజేయటమే ముఖ్య ఉద్దేశమని అన్నారు.అలాగే మండల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థికంగా అనేక ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్న నిరుపేదల గుండెల్లో ధైర్యం నింపేందుకు మండవా చారిటబుల్ ట్రస్ట్ ముందు ఉంటుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండవ చారిటబుల్ ట్రస్ట్ బృందం,ఎమ్మార్పీఎస్ నాయకులు,ఎస్సీ కాలనీవాసులు, ముటుకూరు, కంచరగుంట గ్రామస్తులు పాల్గొన్నారు.



## పెద్దవడుగూరు పొలాల్లో పేకాట రాయుళ్లపై పోలీసుల దాడి

### ఏడుగురి అరెస్ట్, రూ. 25,800 స్వాధీనం

**పెద్దవడుగూరు మే 21 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** మండల పరిధిలోని పొలాల్లో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న పేకాటపై పెద్దవడుగూరు పోలీసులు గురువారం మెరుపు దాడి నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై ఆంజనేయులు సిబ్బందితో కలిసి వెళ్లి పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 25,800 నగదుతో పాటు పేక ముక్కలను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ.. మండల పరిధిలోని గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు సాగినా సహించేది లేదని హెచ్చరించారు. గ్రామాల్లో ఎక్కడైనా పేకాట, మట్కా, క్రికెట్ బెట్టింగ్ వంటి చట్టవ్యతిరేక పనులు జరుగుతుంటే ప్రజలు వెంటనే 9440796826 నెంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచబడతాయని ఆయన స్పష్టం చేశారు

## వేమూరు మండలం లో ఎమ్మెల్యే నక్క ఆనంద బాబు అధ్యక్షతన జరుగనున్న శుక్రవారం ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమం : జిల్లా కలెక్టర్

- వేమూరు మండలం లో స్థానిక ఎమ్మెల్యే నక్క ఆనందబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక పి జి ఆర్ ఎస్ కార్యక్రమం.
- రేపు అనగా శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక.
- పిజిఆర్ఎస్ కార్యక్రమానికి అన్నిశాఖల, మండల, డివిజన్, జిల్లా అధికారు లు హాజరు కావాలి.
- వీవవనెశీయఖఎ.ఖజూ.స్త్రశీజ.అఅ వెబ్సైట్ నందు అర్జీలు నమోదు చేసుకోవచ్చును.



**ది 21 మే 2026 . (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిస్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమము నిర్వహించబడుతుందని తెలిపారు. ఇంకా పై ప్రతి శుక్రవారం జిల్లాలో ఎక్కడ ఒక చోట పి జి ఆర్ ఎస్,నిర్వహించడం జరుతుందన్నారు. 22 న అనగా శుక్రవారం రోజున వేమూరు నియోజకవర్గ కేంద్రం వేమూరు మండల యంపిడి ఓ కార్యాలయం నందు స్పెషల్ ప్రజా ఫిర్యాదుల పరిస్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే నక్క ఆనంద బాబు ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వేమూరు నియోజవర్గం స్థాయి లో నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి నియోజవర్గం పరిధిలోని అన్ని శాఖల మండల, డివిజన్, మరియు జిల్లా స్థాయి అధికారులు తప్పకుండా హాజరు కావాలని, వేమూరు నియోజకవర్గం పరిధిలోని మండలాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## దేవాంగపురిలో ఉచిత హోమియో వైద్య శిబిరం




**చీరాల మే 21 (క్రైమ్ కౌంటర్):** చీరాల మండలం దేవాంగపురి గ్రామంలోని షిర్డీ సాయిబాబా మందిరంలో గురువారం ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పెదగంజాం ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ వై. భవాని, చీరాల వైద్యురాలు ఎన్. కాంచన దేవి, స్వర్ణ వైద్యులు డాక్టర్ పి. ప్రదీప్ కుమార్ పాల్గొని సుమారు 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రజలు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయట తిరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే తగినంత నీరు తాగుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మందిర కమిటీ అధ్యక్షులు సిద్ధి బుచ్చేశ్వరరావు, సహాయ కార్యదర్శి నాసిక పద్మావతి, కోశాధికారి మార్టూరి బాలాజీ, గుత్తి పరంజ్యోతి, వైద్య సిబ్బంది ఎన్. ప్రియదర్శిని, తులసిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి :

### మున్సిపల్ కమిషనర్ నూతన ఛాంబర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే.అరవింద బాబు.

**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట (ప్రతినిధి. జి.ఎం.కె. గాంధీ)**–నరసరావుపేట పురపాలక సంఘం కార్యాలయంలో రూ.15 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన కమిషనర్ ఛాంబర్‌ను నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు గురువారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,ఉమ్మడి కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు. నూతన ఛాంబర్ ప్రారంభంతో మున్సిపల్ పరిపాలన మరింత సమర్థవంతంగా కొనసాగుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో మున్సిపల్ శాఖ పాత్ర అత్యంత కీలకమని అన్నారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా పారిశుధ్యం,మంచినీటి సరఫరా,రోడ్ల నిర్వహణ,కాలువల శుభ్రత,వీధి దీపాల నిర్వహణ వంటి మౌలిక వసతుల అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించి సమస్యల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పట్టణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయడంతో పాటు భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అనంతరం మున్సిపల్




కమిషనర్ రమ్య కీర్తన అధికారులతో కలిసి పట్టణంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, పెండింగ్‌లో ఉన్న పనులు, ప్రజలకు అందిస్తున్న పౌర సేవలపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.నూతన కమిషనర్ ఛాంబర్‌తో కార్యాలయ పరిపాలన మరింత సౌకర్యవంతంగా మారి ప్రజలకు సేవలు మెరుగుపడతాయని అధికారులు తెలిపారు.

## చీరాలలో ఘోర రోడ్డు ప్రమాదం.. యువకుడు మృతి



**చీరాల మే 21 (క్రైమ్ కౌంటర్):** బాపట్ల జిల్లా చీరాలలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మంచినీటి చెరువు సమీపంలో ఓ కారు అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లడంతో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.పోలీసుల వివరాల ప్రకారం.. చీరాల జవహర్ కాలనీకి చెందిన మనోజ్ (16) తన స్నేహితులు దుర్గ, భరణితో కలిసి పని నిమిత్తం కారులో బయటకు వెళ్లాడు. రాత్రి సమయంలో తిరిగి చీరాలకు వస్తున్న క్రమంలో మంచినీటి చెరువు వద్దకు చేరుకోగానే కారు ఒక్కసారిగా అదుపుతప్పి కాలువలో పల్టీలు కొడుతూ దూసుకెళ్లింది.ఈ ప్రమాదంలో మనోజ్ అక్కడికక్కడే మృతి చెందగా, గాయపడిన దుర్గ, భరణిని స్థానికులు వెంటనే చీరాల ప్రభుత్వ వైద్యాశాలకు తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యువకుడు మృతిచెందడంతో కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## గుడ్ న్యూస్.. నాలుగు యూసీఎఫ్ ప్రాజెక్టులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్..

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో రూ.1,990.83 కోట్ల విలువైన అర్బన్ ఛాలెంజ్ ఫండ్ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఆంధ్రప్రదేశ్ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఈ మేరకు నాలుగు కీలకమైన పట్టణ మౌలిక వసతుల ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని వెల్లడించారు. యూసీఎఫ్ ద్వారా ఈ ప్రాజెక్టుల కోసం కేంద్రం రూ.497.71 కోట్ల ఆర్థిక సహాయం అందించనుందని మంత్రి పేర్కొన్నారు.

## రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఆమంచి



**చీరాల, మే 21 (క్రైమ్ కౌంటర్):** దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా చీరాల ముక్కోణం పార్క్ సర్కిల్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మాజీ శాసనసభ్యుడు ఆమంచి కృష్ణమోహన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన విద్యా మౌలిక వసతులు




**ది 21 మే 2026 . (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రేపల్లె నియోజకవర్గంలో విద్యా మౌలిక వసతుల బలోపేతం.

– రేపల్లె నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యా అవకాశాలు అందుబాటులోకి తీసుకువస్తూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు ఫలితాలిస్తున్నాయి. ఈ పనులు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐఏఎస్ గారు పర్యవేక్షణలో సమర్థవంతంగా అమలు అయ్యాయి. ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన విద్యా మౌలిక వసతుల పనులు విద్యార్థులకు ఆధునిక విద్యా వాతావరణాన్ని అందిస్తున్నాయి.

– రేపల్లె పట్టణంలో రూ.4 కోట్ల వ్యయంతో మోడల్ డిగ్రీ కళాశాల భవన నిర్మాణం పూర్తి చేశారు. విశాలమైన తరగతి గదులు, ఆధునిక సదుపాయాలతో నిర్మించిన ఈ భవనం స్థానిక విద్యార్థులకు ఉన్నత విద్యను మరింత చేరువ చేసింది. గ్రామీణ ప్రాంత యువతకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించడంలో ఈ కళాశాల కీలకంగా మారనుంది.

– అదేవిధంగా రేపల్లెలో రూ. 8 కోట్ల వ్యయంతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం పూర్తి చేశారు. సాంకేతిక విద్యను గ్రామీణ యువతకు అందుబాటులోకి తీసుకువస్తూ ఉపాధి అవకాశాలకు దోహదపడే విధంగా ఈ కళాశాల అభివృద్ధి చేయబడింది. ఆధునిక ల్యాబ్‌లు, విద్యా వసతులతో విద్యార్థులకు మెరుగైన శిక్షణ అందనుంది.

– నగరం ప్రాంతంలో రూ. 1.40 కోట్ల వ్యయంతో ఎస్వీఆర్ఎం డిగ్రీ కళాశాల భవన నిర్మాణం పూర్తి చేశారు. అలాగే ప్రభుత్వ హాస్టళ్లలో మరమ్మతులు, దోమతెరల ఏర్పాటు వంటి పనులు పూర్తి చేసి విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించారు.

– ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఆధునిక మౌలిక వసతులు కల్పించడం ద్వారా గ్రామీణ విద్యార్థులకు నగర స్థాయి విద్యా అవకాశాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు.

## మే 28న బక్రీద్ సెలవు: ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**తేది 21 మే 2026 . (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకునే బక్రీద్ పండగ సెలవు దినాన్ని మారుస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముందుగా ప్రకటించిన మే 27న కాకుండా మే 28వ తేదీన ఈ బక్రీద్ సెలవు దినంగా ఉంటుందని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలకు ఈ మార్పు వర్తిస్తుందని జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

# కర్లపాలెం మండలం దుండివారిపాలెం గ్రామం చెరువు కు “జలధార జలహారతి” ద్వారా మహర్దశ

### ఆనందంతో కంకణం కట్టుకొని అడుగు వెనుక అడుగు వేస్తూ కదం త్రొక్కిన గ్రామ ప్రజలు

### జలధార జలహారతిపై ప్రత్యేక కథనం (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)



- జల భద్రతకు శ్రీకారం
- తీరనున్న నీటి కష్టాలు
- పాడైన చెరువుకు మరమ్మతులు
- వేసవిలో నీటి ఎద్దడి లేనట్టే
- భవిష్యత్తులో పుష్కలంగా నీరు

**ది 21 మే 2026 . (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** ఒకప్పుడు ప్రాణాధారమైన చెరువు ఒట్టి పోయింది. జల సమృద్ధి తో దాహార్తిని తీర్చే నాటి చెరువు గత 18 ఏళ్లుగా బీటలువారింది. తాగు, సాగు నీరు లేక గ్రామం వెలవెల పోతుంది. తాగునీటి కష్టాలను ఎదుర్కొంటున్న గ్రామ ప్రజలు ఇక భవిష్యత్తులో దాహార్తిని అధిగమించాలని నిర్ణయించుకున్నారు. అదే సమయంలో “జలధార జలహారతి” కార్యక్రమం కింద కర్లపాలెం మండలం దుండివారిపాలెం గ్రామం చెరువు ఎంపికయ్యింది. వెంటనే ఊరంతా ఒక్కటయ్యింది. వర్షం నీటిని ఒడిసిపట్టాలని తీర్మానించింది. ఒట్టి పోయిన చెరువును కల్పతరువుగా మార్చేందుకు గ్రామ ప్రజలంతా కంకణబద్ధులయ్యారు. చెరువు మరమ్మతులు, ఆధునికీకరణకు ప్రజలు శ్రీకారం చుట్టారు. కొన్నేళ్లుగా పాడైపోయిన చెరువును జల ధారగా మార్చాలని ప్రజలు నిశ్చయించుకున్నారు. ఆ దిశగా గ్రామస్తులు అడుగులు ముందుకు వేసి కదం తొక్కుతున్నారు.

**గ్రామస్తులంతా కలిసి**

కర్లపాలెం మండలం దుండివారిపాలెం గ్రామంలో తాగునీటి కష్టాలు పూర్తిగా తీరనున్నాయి. జలధార జలహారతి కార్యక్రమం ద్వారా గ్రామాల్లోని 8 ఎకరాల చెరువును పునరుద్ధరించడానికి ప్రభుత్వం అధికారికంగా అనుమతులు జారీ చేసింది. ఈ చెరువు వినియోగంలోకి వస్తే నాలుగు గ్రామాలకు తాగు, సాగునీటి సమస్య తీరనుంది. ఉపాధి హామీ పథకం కింద చెరువును శుభ్రం చేసే పనికి ఆమోదం తెలిపింది. ఎన్ఆర్ఈజీఎస్ తో ప్రభుత్వం తనవంతుగా చేయూతనందిస్తుంది. భవిష్యత్తులోనూ ఇలాంటి దాహార్తి సమస్యలు పునరావృతం గాకుండా గ్రామస్తులంతా కలిసి పనులు చేపట్టేందుకు నడుము భిగించారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని గ్రామమంతా ఏకమై చెరువును శుభ్రం చేయడానికి ముందుకు వచ్చింది. 42 మంది గుణపాలు, చెలకపారలు, తట్టా బుట్ట చేతబట్టి పనులకు ముందుకు సాగారు. పూడికతీత పనులు, మట్టి, చిల్ల చెట్లు మట్టి తొలగింపు పనులకు ఉపక్రమించారు.

**వర్షం నీరు భద్రంగా**

గ్రామాన్ని పట్టిపీడిస్తున్న తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కరించాలని గ్రామ ప్రజలు తీర్మానించారు. వర్షం నీటిని ఒడిసి పట్టాలని ప్రజలంతా కలిసి వచ్చారు. ఎనిమిది ఎకరాల చెరువు పూడికతీత పనులు ప్రారంభించారు. రానున్న వర్షాకాలంలో కురిసిన వర్షాన్ని నిల్వ చేయాలని చెరువు సామర్థ్యం పెంచే పనిలో నిమగ్నమయ్యారు. ఆ చెరువు ద్వారా ఆ గ్రామ ప్రజలందరికీ తాగునీరు అందించడం, ఆయకట్టు భూములకు సాగునీరు అందించాలని ఉద్దేశించారు. వెనువెంటనే గ్రామస్తుల ఆలోచనలకు కార్యరూపం ఇచ్చారు. వేసవిలోనూ నీటి తడులు ఉండాలని గ్రామస్తులు తీర్మానించారు.

**భూగర్భ జలాలు**

దుండివారిపాలెం గ్రామంలో సుమారు 4,000 మంది జనాభా ఉండగా, పంచాయతీ బోర్ల ద్వారానే ప్రజల దాహార్తిని తీర్చే పరిస్థితి నెలకుంది. చెరువును శుభ్రం చేసి వినియోగంలోకి తెస్తే ఆ గ్రామానికి పుష్కలంగా త్రాగు నీరందుతోంది. ఆ గ్రామంతో కలిపి మొత్తంగా నాలుగు గ్రామాలు లబ్ధి పొందుతాయి. తొలగించిన మట్టిని చెరువు కట్టకు వేసి కట్టను బలోపేతం చేస్తున్నారు. వర్షాలు కురిస్తే చెరువు పూర్తిగా వినియోగంలోకి రానుంది. చెరువు నిల్వ సామర్థ్యం 32 లక్షల,39 వేల లీటర్లకు చేరుకుంటుంది. తద్వారా భూగర్భ జల నీటిమట్టం మరింత పెరగనుంది. 100 ఎకరాల ఆయకట్టు భూములు సాగులోకి రానున్నాయి. సగటున 80 మంది రైతులకు లబ్ధి చేకూరనుండగా, చుట్టుపక్కల ఉన్న 20 బోర్లు రీఛార్జ్ కావచ్చని అధికారులు అంచనాలు వేశారు. వేసవికాలంలోనూ ఆ గ్రామ ప్రజలు తాగునీటికి ఇబ్బందులు ఉండవని ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు సాగయ్యే భూములలో పంట దిగబడి మరింత పెరగనుంది. గ్రామస్తులు, రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**నాలుగు గ్రామాలకు సాగునీరు**

వెంకటేశ్వరరెడ్డి, దుండివారిపాలెం గ్రామం, కర్లపాలెం మండలం మాట్లాడుతూ మా ఊరి చెరువు శుభ్రం చేయడం ద్వారా నాలుగు గ్రామాలకు తాగు, సాగునీరు పుష్కలంగా అందుతుంది. అందుకే గ్రామానికి ఏదైనా నా వంతు సాయం అందిచాలని అందరం అనుకున్నాము. చెరువును శుభ్రం చేయడం, నీరు నిల్వ చేయడం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. అందుకే అందరూ కలిసి పనులు చేస్తున్నాము అని ఆనందం వ్యక్తపరిచారు.

## మన ప్రాంతం మన భాద్యత..




**మాగులూరి భానుప్రకాష్ : క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** గ్రామీణ ప్రాంత సామాన్య ప్రజలకు, మహిళలకు, చిన్నారులకు పలు అంశాల పట్ల విజ్ఞాన సంబంధిత సమాచారం, ఆలోచనలు, అవగాహన కల్పించే సమున్నత కార్యక్రమానికి నిన్న కంభంపాడులో శ్రీకారం చుట్టాం. గ్రామీణ రైతు కుటుంబాల విద్యార్థులు సామాజిక బాధ్యతతో తిరిగి గ్రామాలలో ప్రజలకు, సామాన్యులకు పలు విభాగాలలో సమూల అవగాహన కల్పించటమే ధ్యేయం.. మానవ జీవన మూలాలైన – విద్య, వైద్యం, కాన్సర్, పారిశుధ్యం, మహిళా లోకం, పర్యావరణం, సామాజిక భాద్యత లాంటి విభాగాలలో నేటి ఆధునిక ప్రమాణాలను, అనుసరించదగ్గ సూచనలనూ అందించే లక్ష్యం దిశగా విద్యార్థుల ప్రయత్నం అభినందనీయం . గ్రామ పెద్దలు, విద్యావంతులూ, మహిళలూ, పాత్రికేయులూ కూడా వారిని వెన్నుతట్టి ప్రోత్సహించటం, మన ఇంట్లో పిల్లల జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని, ప్రయత్నాన్ని మనం సంస్కరించుకున్నట్లే.. మానవ జీవన పోరాటంలో నేర్చుకోవటం, సరిదిద్దుకోవటం, పాటించటం పురోగమనం, ఉన్నతిలో భాగం. సమాజహితం కోసం..నలుగురికీ మంచిచేసే, విజ్ఞానం అందించే వేదిక ఏదైనా, ఎల్లప్పుడూ మాగులూరి ఫౌండేషన్ సహకారం అందిస్తుంది. జైహింద్..

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

**జర్నలిస్టులు కావలెను**

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.

ప్రకాశం



APTEL/25/A2843

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 171 శుక్రవారం 22- 05 - 2026 పేజీలు : 4 వెల. 2



**రిపోర్టర్లు కావలెను**

క్రైం కౌంటర్


తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు


98497 07349


ఈ నెల 23 వ తేదీన అనగా శనివారం రోజున పల్నాడు జిల్లా క్రోసూరు మండలం లో క్రైమ్ కౌంటర్ దిన పత్రిక ఎడిటర్ మరియు CEO గారైన గౌరవ కటికల వర ప్రసాద్ గారి గృహం నందు జరుగనున్న వారి ప్రియతమ తండ్రి కీ. శే. కటికల నాగయ్య గారి పెద్ద ఖర్మ కార్యక్రమం జరుగును కావున పాత్రికేయులు అందరం ఈ కార్యక్రమానికి వచ్చి వారి కుటుంబాన్ని దర్శించి మీ వెనుక మేమున్నాము అని ధైర్యం చెప్పి వారికి వారి కుటుంబానికి ఓదార్పు అందిద్దాం మరియు కీ. శే. కటికల నాగయ్య గారి పవిత్ర ఆత్మకు నివాళులర్పిద్దాం.

## కష్ట కాలం లో వెంట వచ్చి నిలబడేవాడే నిజమైన స్నేహితుడు....

## మార్కాపురం జిల్లా మరియు పరిసర ప్రాంత మహిళలకు శుభవార్త..



క్రైమ్ కౌంటర్ న్యూస్.....మార్కాపురం జిల్లా....ప్రతి నెల జరిగే నాలుగవ శుక్రవారం ఉచిత క్యాంపులో భాగంగా ఈనెల 22 వ తేదీ అనగా శుక్రవారం శ్రావణి హాస్పిటల్ నందు గర్భిణీ స్త్రీలకు మరియు మహిళలకు ఉచిత మెడికల్ క్యాంపు కలదు. ఈ ఉచిత క్యాంపు నందు ఉచిత ఓపి తో పాటు స్కానింగ్ ఉచితంగా చేయబడును. అదేవిధంగా ఫ్రీ క్యాంపులో బుక్ చేసుకున్న గర్భిణీ స్త్రీలకు ఆపరేషన్ మరియు నార్మల్ డెలివరీ కి అయ్యే ఖర్చులో 30% తగ్గించబడును. కావున మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు..

ఇట్లు
డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ,
శ్రావణి హాస్పిటల్,
మార్కాపురం..
ఫోన్ నెంబర్..08596 222550

## జీఎస్టి కమిషనర్ ను కలిసిన సి.బి.ఐ.సి రాష్ట్ర పెన్షనర్ల సంఘం నేతలు

క్రైమ్ కౌంటర్ న్యూస్....గుంటూరు కమిషనరేట్ పరిధిలోని తొమ్మిది జిల్లాల్లో సెంట్రల్ ఎక్సైజ్, సెంట్రల్ ట్యాక్స్ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ..ఆ శాఖ నూతన కమిషనర్ అరుణ్ రిచర్డ్ కు ఆంధ్రప్రదేశ్ సి.బి.ఐ.సి (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇండైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ కస్టమ్స్) పెన్షనర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. గురువారం గుంటూరు కన్నావారితోటలోని సెంట్రల్ జీఎస్టి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ అరుణ్ రిచర్డ్ ను రాష్ట్ర పెన్షనర్ల సంఘనేతలు టి.వివేకానంద, పి.వి.సత్యనారాయణ, గుమ్మడి సీతారామయ్యచౌదరి, పి.కోటేశ్వరరావు లు మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందచేసారు. పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడానికి తరచూ అదాలత్ లు నిర్వహించాలని కమిషనర్ అరుణ్ రిచర్డ్ ను వారు కోరారు. కార్యాలయానికి వచ్చే ప్రతి విశ్రాంత ఉద్యోగిని గౌరవిస్తూ, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఉద్యోగ విరమణ చేసిన ప్రతి ఉద్యోగికి, వారి సర్వీస్ బుక్ జీరాక్స్ ప్రతులను అందచేయాలని సూచించారు. సర్వీస్ లో ఉన్న ఉద్యోగి చనిపోతే, వారి కుటుంబీకులకు వెంటనే ఉద్యోగం ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. ఫ్యామిలీ పెన్షన్ మంజూరులో ఏర్పడే కుటుంబ తగాదాలను పరిష్కరించి, అర్హులకు ఫ్యామిలీ పెన్షన్ మంజూరు చేయాలన్నారు. పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయానికి జీఎస్టి భవన్ లో ప్రత్యేక గదిని కేటాయించాలని కోరారు.
ఈ సందర్భంగా కమిషనర్ అరుణ్ రిచర్డ్ మాట్లాడుతూ..పెన్షనర్ల సమస్యలకు తొలి ప్రాధాన్యత ఇస్తానన్నారు. పెన్షనర్ల ను సర్వీస్ ఉద్యోగులతో సమానంగా




చూస్తామన్నారు. ప్రతి పెన్షనర్ తన ఇబ్బందులను కమిషనర్ దృష్టికి నేరుగా తీసుకురావాలన్నారు. తన హయాంలో విశ్రాంత ఉద్యోగులందరికీ మేలు చేయటానికి కృషి చేస్తానన్నారు.
తొలుత నూతన బాధ్యతలు చేపట్టిన కమిషనర్ కు, పెన్షనర్ల సంఘ నేతలు పుష్ప గుచ్చాలు, పూల మొక్కలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అడిషనల్ కమిషనర్ బి.లక్ష్మీనారాయణ ను కూడా నేతలు కలిసి సమస్యలు వివరించారు.

## హస్త కళాకారులకు 365 రోజుల ఉపాధే లక్ష్యం: మంత్రి సవిత

క్రైమ్ కౌంటర్ న్యూస్... రాష్ట్రంలోని హస్తకళాకారులకు ఏడాదిలో 365 రోజులూ ఉపాధి కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. లేపాక్షి షోరూమ్‌లు హస్తకళల విక్రయాలపై గుంటూరు జిల్లా కొలనుకొండలోని క్యాంప్ కార్యాలయంలో.. ఆంధ్రప్రదేశ్ హస్త క్రాఫ్ట్ డెవల్‌పమెంట్ కార్పొరేషన్ (ఏపీహెచ్‌డీసీ) అధికారులతో బుధవారం మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో నూతన లేపాక్షి షోరూమ్‌ల ఏర్పాటుతో పాటు ప్రస్తుతం ఉన్న షోరూమ్‌లను వినియోగదారులను ఆకట్టుకునేలా అభివృద్ధి చేసే అంశాలపై మంత్రి సవితకు లేపాక్షి ఎండీ విశ్వ వివరించారు. మరమ్మతులు పూర్తి చేసుకున్న ఢిల్లీ, కాకినాడ లేపాక్షి షోరూమ్‌లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. మంత్రి మాట్లాడుతూ... ఈ-కామర్స్, సోషల్ మీడియా వేదికగా లేపాక్షి కళారూపాలను వినియోగదారుల ఇళ్లకే డోర్ డెలివరీ చేయనున్నామని చెప్పారు. కేంద్ర విమానయాన శాఖ అంగీకారం తెలిపినందున రాజమండ్రి ఎయిర్‌పోర్టులో నూతన షోరూమ్ ఏర్పాటుకు త్వరగా చర్యలు తీసుకోవాలన్నారు.

# దివ్యాంగుల పోస్టుల భర్తీలో అన్యాయం జరుగుతోందని జగన్ కు ఫిర్యాదు



**క్రైమ్ కౌంటర్ న్యూస్...** రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, లెక్చరర్ పోస్టుల భర్తీలో దివ్యాంగులకు అన్యాయం జరుగుతోందని ఆల్ యూనివర్శిటీ దివ్యాంగ్ వింగ్స్ ప్రతినిధులు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ను కలిసి ఫిర్యాదు చేశారు. చంద్రబాబు ప్రభుత్వం తమలాంటి దివ్యాంగులకు అవకాశాలు ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన వైఎస్ జగన్, దివ్యాంగులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.....

# అడిషనల్ ఎస్పీ గా డాక్టర్ టి. డి యశ్వంత్ కు పదోన్నతి.



**క్రైమ్ కౌంటర్ న్యూస్....**డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డిఎస్పీ) గా పనిచేస్తున్న తంగిరాల దత్త యశ్వంత్ కు అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఏఎస్పీ) గా పదోన్నతి లభించింది. ఈ మేరకు రాష్ట్ర హోమ్ శాఖ కార్యాలయం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి.

ఈయన తొలుత చిత్తూరు జిల్లా పుత్తూరు సబ్ డివిజన్ డిఎస్పీ గాను, అనంతరం పుట్టపర్తి, తిరుపతి,జమ్మలమడుగు సబ్ డివిజన్ లలో డిఎస్పీ గా సమర్ధవంతంగా బాధ్యతలను నిర్వర్తించారు.

అలాగే ఈయన పనిచేసిన అన్ని సబ్ డివిజన్ లు రాయలసీమ ప్రాంతాల్లోనే ఉండడం విశేషం.

ఈయన చిత్తూరు జిల్లాలో పని చేసిన సమయంలో అక్రమంగా తరలిస్తున్న ఎర్ర చందనం స్మగ్లర్లను సమయ స్ఫూర్తితో పట్టుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయనకు రాష్ట్ర హోమ్ శాఖ ఉన్నతాధికారుల నుండి ప్రశంసలు అందాయి.

ఈయన పనిచేసిన అన్ని ఏరియాల్లో ప్రజల నుండి మంచి అధికారిగా పేరు తెచ్చుకున్నారు.అలాగే నిజాయితీ గల అధికారిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు.

ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , కార్యాలయంలో చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ గా బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు.

ఈయన సిఎం కార్యాలయంలో సమర్ధవంతంగా బాధ్యతలను నిర్...





**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా....**మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ అల్తాఫ్ హుస్సేన్ ,ని మరియు పట్టణ ఎస్సై విశ్వనాథ రెడ్డి ,ని మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం ఇరువురిని శాలువాతో సత్కరించిన ఉదయ అక్షరం మార్కాపురం టౌన్ రిపోర్టర్ సుంకర శ్రీనివాసులు, స్వతంత్ర టీవీ రిపోర్టర్ శ్రీకాంత్......

# కళ్ళు పోతున్నాయి

# నరకంగా మారిన రాత్రి ప్రయాణం

## ప్రమాదాలకు ప్రధాన కారణం ఎల్ఈడీ లైట్లు

## సగం లైట్ స్టిక్కర్ నిబంధన జాడలేదు



**క్రైమ్ కౌంటర్ న్యూస్....**రాత్రి 7గంటల తరువాత వాహనాలు నడపాలంటే భయమేస్తోంది. ఎదురొచ్చే వాహనాల లీూజుణ లైట్స్ వల్ల కళ్లు కనిపించకుండపోతున్నాయికొత్తగా వచ్చే వాహనాలు కొత్తగా ఎల్ఈడి లైట్స్ తో వస్తున్నాయి. ఆర్టీవో పోలీస్ అధికారుల పర్యవేక్షణ కరువు. నియంత్రణ జాడ ఎక్కడా లేదు.

గతం లో వాహనాల హెడ్ లైట్ కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ ఉండాలి అన్న నిబంధన ఉండేది.. అసలు ఆ రూల్ వుందో తీసేసారో కూడా తెలియట్లేదు . ఎల్ఇడి లైట్ ల వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక....కళ్ళు మసకబారి ఏమీ కనపడకుండా పోయి. ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి, కనుక సంబంధిత అధికారులు వాహనాల హెడ్ లైట్స్ ల కు వస్తున్న శ్రీవస లైట్స్ గురించి చర్య తీసుకొని కనీసం హెడ్ లైట్ల కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ కానీ, బ్లాక్ పెయింట్ కానీ వేయాలనే రూల్ ను పునరుద్ధరించాలి అని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.....

# 'శ్రీ వివేక' డిగ్రీ ప్రథమ సెమిస్టర్‌లో విద్యార్థులు విజయం



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,ఆంధ్ర కేసరి** విశ్వవిద్యాలయం నేడు విడుదల చేసిన డిగ్రీ మొదటి సంవత్సరం, మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో కందుకూరు శ్రీ వివేక డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో విజయదుందుభి మోగించారని కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు ప్రకటించారు.విభాగాల వారీగా .. బీసీఏ విభాగంలో అమృత -- 98% (ప్రథమ స్థానం) వెంకటలక్ష్మి కుసుమ -- 93% (ద్వితీయ స్థానం)సుబీన్ -- 92% (తృతీయ స్థానం), బీకాం విభాగంలో అర్షియా -- 88% (ప్రథమ స్థానం) ఆయుష -- 85% (ద్వితీయ స్థానం), యశోద -- 82% (తృతీయ స్థానం)బీఎస్సీ విభాగంలో ప్రీతి -- 89% (ప్రథమ స్థానం)కె. సాయి వెంకట కీర్తి -- 87% (ద్వితీయ స్థానం)జి. స్రవంతి -- 85% (తృతీయ స్థానం) లు సాధించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన లెక్చరర్లను ప్రత్యేకంగా అభినందించారు.విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాబోయే విద్యాసంవత్సరం నుండి బీకాం తో పాటు ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామును శ్రీ వివేక డిగ్రీ కళాశాలలో ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. కొత్తగా చేరబోయే విద్యార్థులు ఈ అంతర్జాతీయ స్థాయి కోర్సును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు జి.బాలభాస్కర రావు, బి.నరేంద్ర బాబు, అకాడమిక్ ఇంచార్జ్ డి.శ్రీనివాసులు మరియు అధ్యాపక సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అభినందనలను తెలియజేశారు.



# ఎమ్మెల్యే నాగేశ్వరరావు విద్యార్థులకు బహుమతులు అందజేత

**గుడ్లూరు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**మండలం లోని బసిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ లో10వ తరగతి పరీక్షల్లో మొదటి నాలుగు స్థానాలు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం బహుమతులను అందజేశారు. మామిడాల ప్రేమ్ కుమార్ (571), యాళ్ల గీత (570), కుడుముల అక్షయ (568), యాళ్ల దీక్షితా రెడ్డి (566) లకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. హైస్కూల్ లో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మార్తాటి జనార్ధన్.... ఒక్కొక్కరికి 5వేల రూపాయలు ఖర్చు చేసి, ఈ బహుమతులు అందించగా, ఎమ్మెల్యే నాగేశ్వరరావు గారు ఆయనను అభినందించారు. విద్యార్థులను కూడా అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు దామా కొండపనాయుడు, గొర్రెపాటి మధుసూదన్ రావు, జొన్నలగడ్డవెంకటాద్రినాయుడు, రావెళ్ల సుధాకర్ రావు పాల్గొన్నారు.

# సరస్వతీ కాలేజీ ను సంప్రదించిన ప్రజాప్రతినిధులు



**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,** 46వ డివిజన్ అంజయ్య రోడ్డులో ఇటీవల నూతనంగా ప్రారంభించబడిన సరస్వతికాలేజీ ప్రెస్టేజ్ ఐఐటి, నిట్ అకాడమీని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి గురువారం సందర్శించారు.ఈకార్యక్రమంలో సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్ విజయకుమార్ , హుడా చైర్మన్ షేక్ రియాజ్ ఏఎంసి చైర్మన్ రాచాగర్ల వెంకట్రావు తాత ప్రసాద్ ఆత్మకూరు బ్రహ్మయ్య బెల్లం సత్యం కండే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ ఎం ఎల్ ఏ ఇంటూరి



**క్రైం కౌంటర్ ప్రతినిధి కందుకూరు టౌన్,**పేదలకు ఆరోగ్య భద్రతే ప్రధాన లక్ష్యంగా, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో కందుకూరు అర్బన్, రూరల్ పరిధిలోని 32 మంది లబ్ధిదారులకు ఆయన, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం పంపించేశారు

ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పట్టణ మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర ముస్లిం మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నాదెళ్ల వెంకటరమణయ్య, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు, నాయకులు బైరపునేని కోటయ్య, రావుల రవి, కాకుమాని ప్రవీణ్, షేక్ షరీఫ్, మణికే మాల్యాద్రి, మచ్చా మనోహర్, దార్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఐటీ సేవలన్నీ అస్మదీయ కంపెనీకి అప్పగించేలా ఢిల్లీ డీల్స్ అధికారి ప్లాన్



**క్రైం కౌంటర్ న్యూస్ మే 21:** ఆరోగ్య శాఖలో అవినీతి అంతా ఇంతా కాదు. మందుల కొనుగోళ్లు.. వైద్య పరికరాల కొనుగోళ్లు.. బిల్లుల చెల్లింపులు.. చివరికి టెండర్ ప్రక్రియలోనూ అధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ముఖ్యంగా 'ఢిల్లీ డీల్స్' అధికారి అవినీతి దాహానికి అడ్డూఅదుపు లేకుండా పోతోంది. ఆరోగ్య శాఖ పిలిచే ప్రతి టెండర్‌లోనూ 'నాకేంటి' అన్న ధోరణిలో వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా తీసుకున్న సంజీవని, సిటిజన్ హెల్త్ స్క్రీనింగ్, పాపులేషన్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టులలోనూ చేతివాటం ప్రదర్శిస్తున్నారు. కొన్ని టెండర్లలో ముందుగానే కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుని వాటికి అనుగుణంగా టెండర్ నిబంధనలు రూపొందించడం, వాటికే టెండర్ వచ్చేలా ఒత్తిడి చేయడం సదరు అధికారికి అలవాటుగా మారింది. ఈ మధ్యకాలంలో ఆరోగ్య శాఖలో ఐటీ సేవలపై ఢిల్లీ డీల్స్ అధికారి కన్ను పడింది. ఐటీ పేరుతో కోట్లు లూటీ చేసేద్దామని స్కెచ్ వేశారు. ముఖ్యంగా ఎన్‌హెచ్‌ఎం (నేషనల్ హెల్త్ మిషన్)లో ఐటీ సేవలు చాలా కీలకం. ఆశా వర్కర్ దగ్గరి నుంచి పీహెచ్‌సీ వైద్యుల వరకూ ప్రతి ఒక్కరికి ఒక యాప్ ఉ ంటుంది. ఆ యాప్ ద్వారానే వారు కీలకమైన నివేదికలు ఎన్‌హెచ్‌ఎంకు పంపిస్తుంటారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ఏ సర్వే చేపట్టినా యాప్‌ల ద్వారా నివేదికలు తెప్పించుకుంటుంది. ఎన్‌హెచ్‌ఎంలో దాదాపు 40 యాప్‌ల వరకూ ఉపయోగిస్తున్నారు. ఈ యాప్‌లను నిర్వహించేందుకు ఒక ఐటీ కంపెనీని టెండర్ ప్రక్రియ ద్వారా ఐదేళ్ల క్రితం ఎంపిక చేశారు. ఈ ఏడాది జనవరిలో ఆ టెండర్ గడువు పూర్తయింది. ఇప్పుడు మళ్లీ టెండర్లు ఆహ్వానించి కొత్త ఐటీ కంపెనీని ఎంపిక చేసి, యాప్‌ల నిర్వహణ బాధ్యతను అప్పగించాలి. ఢిల్లీ డీల్స్ అధికారి కన్ను దీనిపై పడింది.ఐటీ కార్యకలాపాలు, డేటా కలెక్షన్‌పై దృష్టిపెట్టారు.

వారానికి రెండు సార్లు వీడియో కాన్ఫరెన్స్‌లు, రోజు కోసారి టెలీకాన్ఫరెన్స్‌లు నిర్వహించడం, రోజువారీ డేటా ఇవ్వడంటూ ఆశా వర్కర్ దగ్గర నుంచి వైద్యులు, డీఎంహెచ్‌వోలు చివరికి హెచ్‌వోడీల వరకూ ఒత్తిడి చేస్తున్నారు. అడిగిన డేటా ఇవ్వకపోతే వారికి తిట్లదండకం తప్పదు. గత ఏడు నెలల నుంచి ఆరోగ్య శాఖలో ఇదే తంతు. ఇదంతా అస్మదీయ ఐటీ కంపెనీలను ఆరోగ్య శాఖలోకి తీసుకురావడానికే అన్న విషయం ఇప్పుడు బహిర్గతమైంది. ఎన్‌హెచ్‌ఎం ఐటీ టెండర్ల విలువ రెండింతలు చేశారు. ప్రస్తుతం ఎన్‌హెచ్‌ఎం ఐటీ సేవలకు నెలకు రూ.23 లక్షలు చెల్లిస్తోంది. అంటే.. ఏడాదికి రూ.2.76 కోట్లు. ఆ మొత్తాన్ని ఢిల్లీ డీల్స్ అధికారి ఏకంగా రూ.5 కోట్లకు పెంచారు. ఈ టెండర్‌ను అస్మదీయ కంపెనీకి అప్పగించాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.

ఉన్నతాధికారులపై తిట్లదండకంఎన్‌హెచ్‌ఎంలో ఐటీ సేవల కోసం ఆరోగ్యశాఖ కమిషనర్ విన్నపం మేరకు ఏపీటీఎస్(ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ సర్వీసెస్) టెండర్లు ఆహ్వానించింది. మే మొదటి వారంలో పిలవగా నాలుగు కంపెనీలు బిడ్లు వేశాయి. ఇందులో ప్రస్తుతం ఐటీ సేవలు అందిస్తున్న కంపెనీతో పాటు ఢిల్లీ డీల్స్ అధికారి అస్మదీయ ఐటీ కంపెనీ కూడా ఉన్నాయి. మూడు కంపెనీలు అర్హత సాధించాయి. ఆ అధికారి అస్మదీయ కంపెనీ మాత్రం డిస్క్వాలిఫై అయింది. ఈ విషయం తెలియగానే ఆయన ఆగ్రహం చెందారు. ఆరోగ్య శాఖ కమిషనరేట్‌లో ఉ న్నతాధికారులందరిపై ఒక రౌండ్ తిట్లదండకం అందుకున్నారు. ఏపీటీఎస్ అధికారులతో మాట్లాడి అస్మదీయ కంపెనీకి అర్హత కల్పించాలని కోరారు. ఏపీటీఎస్లో ఉన్న కీలక అధికారి దీనికి అంగీకరించలేదు. అయినా, టెండర్లు రద్దు చేయాలని ఒత్తిడి చేస్తున్నారు. మూడోసారి టెండర్ ముఖ్యమంత్రి చంద్రబాబు పాపులేషన్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టిపెట్టారు. ఇందులో ఆరోగ్య శాఖ కీలక బాధ్యతలు నిర్వహిస్తోంది. ప్రజలు ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లల్ని కనాలని ప్రచారం చేసే బాధ్యత ఆరోగ్య శాఖకు అప్పగించారు. ఈ దిశగా గ్రామాలు, గిరిజన ప్రాంతాలు, పట్టణాల్లో మహిళలను ప్రోత్సహించి, వారిలో అవగాహన కల్పించే బాధ్యతను ఆరోగ్య శాఖ ఒక ప్రైవేటు కంపెనీకి అప్పగించాలని ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసింది. సదరు కంపెనీ సోషల్ మీడియా, ఇతర సామాజిక మాధ్యమాల్లోనూ మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఈ టెండర్లను కూడా ఏపీటీఎస్కు అప్పగించారు. టెండర్ పిలవక ముందే ఢిల్లీ డీల్స్ అధికారి ఢిల్లీకి చెందిన ఐటీ కంపెనీతో మాట్లాడుకున్నారు. టెండర్లలో సదరు కంపెనీ అర్హత సాధించలేదు. దీంతో టర్నోవర్‌ను మూడుసార్లు తగ్గించారు. తొలుత రూ.8 కోట్లు టర్నోవర్ పెట్టారు. దానిని రూ.4కోట్లకు తగ్గించారు. అయినా సదరు కంపెనీ అర్హత సాధించలేదు. దీంతో ఇప్పుడు టర్నోవర్‌ను రూ.1.5 కోట్లకు తగ్గించారు. ఇప్పటి వరకూ రెండుసార్లు టెండర్లు రద్దు చేసి తాజాగా మూడోసారి టెండర్ పిలిచారు.

# శబ్ద కాలుష్య నియంత్రణలో ఎవరికీ మినహాయింపుల్లేవు




**క్రైం కౌంటర్ న్యూస్ మే 21:** దేశ పురోగతికి పరిశ్రమలు ఎంత ముఖ్యమో.. ప్రజల ఆరోగ్యం, పర్యావరణాన్ని కాపాడుకోవడమూ అంతే ముఖ్యమని డిప్యూటీ సీఎం, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. బుధవారం మంగళగిరిలోని క్యాంప్ ఆఫ?సలో కా లుష్య నియంత్రణ మండలి ఉ న్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. కొన్ని పరిశ్రమ లు కేవలం లాభాల కోసం నిబంధనలను పక్కనపెట్టి జనావాసాల మధ్య కాలుష్యాన్ని వెదజల్ల డం సరికాదన్నారు. పరిశ్రమలు గ్రీన్ బెల్ట్ ఏర్పా టు చేసుకోవాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలను ఉల్లంఘించే పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మైనింగ్ పేరుతో పేలుళ్లు చేయడం వల్ల నివాస గృహాలు బీటలుబారి ఇబ్బందులు తలెత్తుతున్నాయనే ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. పర్యావర ణ ప్రమాణాలను అన్ని మైనింగ్ సంస్థలూ కచ్చితంగా పాటించాల్సిందేనన్నారు. "కాలుష్య తనిఖీలు మొక్కుబడిగా మారకూడదు. క్షేత్రస్థాయి తనిఖీలకు వెళ్లినప్పుడు బాధితులను కూడా కమిటీలో భాగస్వాములను చేయాలి. శబ్ద కాలుష్య నియంత్రణపై సుప్రీంకోర్టు మార్గదర్శకాలను కచ్చితం గా పాటించాలి. మతపరమైన, సాంస్కృతికపరమైన కార్యక్రమా ల పేరుతో ఇతరుల ప్రశాంతత కు భంగం కలిగించే హక్కు ఎవరికీ లేదు. శబ్ద కాలుష్య నియంత్రణ విషయంలో పరిశ్రమలు, సంస్థలు, ప్రార్థనా మందిరాలు నిబంధనలను కచ్చితంగా పాటించాలి. ఇందులో ఎవరికీ మినహాయింపులు లేవు" అని స్పష్టం చేశారు. 'వైట్ కేటగిరి పరిశ్రమలు కూడా కాలుష్యం వెదజల్లుతున్నాయని తెలిపా రు. "బయటకు అస్సలు కాలుష్యం వెదజల్లని పరిశ్రమలుగా చెప్పుకొంటూ.. ఆర్గానిక్ వేస్ట్, రసాయన వ్యర్థాలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. దీనిపై నెల్లూరు నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి." అని పవన్ తెలిపారు. గోస్తనీ నది కాలుష్యం బారిన పడిందని, వేంద్ర గ్రామంలో సేకరించిన నీటి నమూనాల్లో బయోలాజికల్ ఆక్సిజన్ డిమాండ్ 15ఎంఎల్/1కి చేరిందని ఆందోళన వ్యక్తం చేశారు.

తాగునీటి నాణ్యతపై ఫోకస్ తాగునీటి నాణ్యతను పెంచడానికి, ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రతీ పంచాయతీలో ఉన్న ఫిల్టర్‌బెడ్లను నెలరోజుల్లో శుభ్రం చేయాలని ఉ పముఖ్యమంత్రి పవన్‌కల్యా ణ్ అధికారులను ఆదేశించారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో జల్‌జీవన్ మిషన్ పనుల పురోగతిపై సమీక్షించా రు. ఫ్లోరైడ్ ప్రమాదకర స్థాయిలో ఉన్న ప్రాంతాల్లో తాగునీటిని మాత్రమే కాకుండా, గృహ అవసరాలకు సరఫరా చేసే నీటిని పూర్తి శుద్ధి చేసి సరఫరా చేయాలని సూచించారు. విద్యార్థుల వసతి గృహాల్లో తాగునీటి నాణ్యతకు ఎఫ్‌టీకే కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు.

# ఆధునిక యుగపు ఆధ్యాత్మికవేత్త రవిశంకర్



**క్రైం కౌంటర్ న్యూస్ మే 21:** రాష్ట్రంలో 1,162 మెగావాట్ల సామర్థ్యంతో 228 ఫీడర్ లెవెల్ సోలరైజేషన్ ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. పీఎం కుసుమ్ పథకంలో సాగుతున్న ఈ పనులను ఈ ఏడాది డిసెంబరు నాటికి పూర్తి చేయాలని సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అధికారులను ఆదేశంచారు. వెలగపూడి సచివాలయం నుంచి డిస్కంల సీఎండీలు లోతేటి శివశంకర్, పృథ్వీతేజ్ ఇమ్మడి, పి.పుల్లారెడ్డి, నెడ్‌క్యాప్ ఎండీ కమలాకర్‌బాబుతోపాటు రాష్ట్రంలోని డిస్కంల ఎస్ఈలు, ప్రాజెక్టు డెవలపర్స్‌తో ఫీడర్ లెవల్ సోలరైజేషన్ ప్రాజెక్టుల పురోగతిపై బుధవారం విజయానంద్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా పీఎం-కుసుమ్ పథకం తీసుకొచ్చిందని, దాని కింద ఏపీసీపీడీసీఎల్, ఏపీఈపీడీసీఎల్, ఏపీఎ?సపీడీసీఎల్, కుప్పం రెస్కో పరిధిలో అమలువుతున్న ఫీడర్ లెవల్ సోలరైజేషన్ పురోగతిని సమావేశంలో సమీక్షించారు. భూసేకరణ, సివిల్ పను లు, మెటీరియల్ ప్రొక్యూర్‌మెంట్, సెంట్రల్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ విడుదలకు అవసరమైన అర్హతల పురోగతిపై చర్చించారు. వ్యవసాయ రంగానికి పగటిపూట నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం సౌర విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించే కీలక పునరుత్పాదకత ఇంధన కార్యక్రమం పీఎం కుసుమ్ అని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో పీఎం-కుసుమ్ కాంపోనెంట్ కింద 1,162.80 మెగావాట్ల సామర్థ్యంతో 228 ఫీడర్ లెవల్ సోలరైజేషన్ ప్లాంట్లు అమలులో ఉన్నాయని తెలిపారు. ప్రాజెక్టులను గడువులోగా పూర్తి చేసేందుకు సివిల్ పనులు, మెటీరీయల్ మొబలైజేషన్‌ను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టుల అమలుపై వారానికి ఒకసారి సమీక్ష నిర్వహించాలని, పెండింగ్ ఉన్నవాటిని వేగంగా పరిష్కరించాలని, డిస్కంలు, డెవలపర్ల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయాలని ఆదేశించారు.



# భౌగోళిక రాజకీయ పరిస్థితులే కారణం

**క్రైం కౌంటర్ న్యూస్ మే 21:** భౌగోళిక రాజకీయ పరిస్థితులు ప్రపంచ దేశాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని, సామాన్య ప్రజల జీవితాలు తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతున్నాయని సీఎం చంద్రబాబు అన్నారు. ఇలాంటి సమయంలో 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' లాంటి సంస్థలు ప్రజలను ఒత్తిడి నుంచి దూరం చేసేందుకు అత్యుత్తమ సేవలందిస్తున్నాయని తెలిపారు. ఒత్తిడిని ఎదుర్కొని సమర్థవంతంగా జీవించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. దానికి ఆర్ట్ ఆఫ్ లివింగ్ వంటి సంస్థలే మార్గనిర్దేశం చేస్తున్నాయన్నారు. శ్రీరవిశంకర్ గురూజీ జన్మదినోత్సవం సందర్భంగా బెంగళూరులో బుధవారం జరిగిన 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' ఫౌండేషన్ 45వ వార్షికోత్సవంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఆర్ట్ ఆఫ్ లివింగ్ వార్షికోత్సవంలో కేవలం ఓ సీఎంగా ఇక్కడికి రాలేదు. ఓ భారతీయుడిగా, గురూజీ బోధనలను అనుసరిస్తున్న వ్యక్తిగా వచ్చాను. రవిశంకర్ కేవలం ఆధ్యాత్మికతను బోధించే గురువు కాదు. శాంతిసామరస్యాలను చాటిచెప్పే ప్రపంచ మానవుడు. హింస లేని సమాజం, ఒత్తిడి లేని మనుషులు అనే అంశాన్ని సాధించాలని దశాబ్దాలుగా బోధిస్తూ మానవాళికి గొప్ప సేవ చేస్తున్నారు." అని పేర్కొన్నారు. గ్రామాల నుంచి అంతర్జాతీయ స్థాయి సంస్థల వరకు, అనిశ్చితి నెలకొన్న కొలంబియా ప్రాంతాల వరకు 'చర్చలు' అనే శాంతి మార్గం ద్వారా మార్పులు తెచ్చిన ఘనత రవిశంకర్‌దని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సామాన్య ప్రజలతోపాటు అంతర్జాతీయ సంస్థల విశ్వాసాన్ని గెలుచుకున్న ఆధునిక యుగపు ఆధ్యాత్మికవేత్త రవిశంకర్ అని కొనియాడారు. 45 ఏళ్ల క్రితం హ్యాపీ హ్యూమన్ బీయింగ్.. స్ట్రెస్ ఫ్రీ సొసైటీ లక్ష్యంతో ప్రారంభమైన ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆ తర్వాత సురక్షిత తాగునీరు, నదుల ప్రక్షాళన, మహిళా స్వయం సమృద్ధి, విలువలతో కూడిన విద్య లాంటి రంగాల్లో ప్రజలకు సేవలందిస్తుండటం అభినందనీయమన్నారు. గతంలో తాను కూడా ప్రజాప్రతినిధులు, అధికారులకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షణ తరగతులు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రపంచంలో ఉండే హిందువులంతా ఒక్కసారైనా తిరుపతి శ్రీవారిని దర్శించుకోవాలని సీఎం సూచించారు.ప్రపంచస్థాయి మౌలిక సదుపాయలను రాష్ట్రంలో కల్పిస్తున్నామని, దాని ఫలితంగా పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని చంద్రబాబు తెలిపారు. ఏపీ సమీకృత అభివృద్ధి సాధించాలన్నదే తన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్లోబల్ ఎకానమీలో ఏపీని కీలక రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. స్పేస్, డ్రోన్, డేటా సెంటర్లు పెద్ద ఎత్తున ఏపీలో ఏర్పాటవుతున్నాయని తెలిపారు. అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు.

# గంగమ్మ సేవలో ముఖ్యమంత్రి



**క్రైం కౌంటర్ న్యూస్ మే 21:** చిత్తూరు జిల్లా కుప్పంలో బుధవారం ప్రసన్న తిరుపతి గంగమాంబ జాతర వైభవంగా జరిగింది. ఆలయంలో విశ్వరూపంలో దర్శనమిచ్చిన గంగమ్మ సేవలో ముఖ్యమంత్రి చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు పాల్గొన్నారు. ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను సమర్పించారు. ఉదయం 11 సమయంలో ఆలయం వద్దకు వచ్చిన సీఎం దంపతులకు అర్చకులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారికి చంద్రబాబు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్రం, ప్రజలు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మొక్కుకున్నారు. ఆలయంలో సుమారు అరగంట సమయం గడిపారు. మధ్యాహ్నం 2.45 గంటలకు హెలికాప్టర్‌లో బెంగళూరు విమానాశ్రయానికి బయలుదేరి వెళ్లారు.కుప్పం గంగమ్మ విశ్వరూప దర్శనం చేసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు.. శాంతిపురం మండలం కడపల్లె వద్ద గల స్వగృహానికి తిరుగు ప్రయాణమయ్యారు. మార్గంమధ్యలో తంజమ్మ కొట్టాలు వద్ద రోడ్డు పక్కన విక్రయిస్తున్న తాటిముంజెలను చూసి ఆగారు. కారు దిగి వెళ్లి లేలేత తాటిముంజెలు కొట్టించుకుని తిన్నారు. రుచిగా, చల్లగా ఉన్నాయంటూ ముంజెల విక్రేతలను మెచ్చుకున్నారు. వారి కుటుంబ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. వారితో గ్రూప్ ఫొటో దిగారు. నగదు చెల్లించాక ఇంటికెళ్లిన చంద్రబాబు.. తాటి ముంజెలు తిన్న అనుభవాన్ని ఫొటోతో సహా ఎక్స్‌లో పోస్టు చేశారు. 'కల్తీ లేదు.. కార్బైడ్ లేదు.. పురుగు మందుల గోల లేదు.. మా కుప్పం ప్రజల మనసులాంటి స్వచ్ఛమైన, చల్లనైన తాటి ముంజెలు రోడ్డు పక్కన ఆగి తింటుంటే ఎంతో హాయిగా ఉంది. మన గ్రామీణ ఆహార ఉత్పత్తులను మించింది ఏముంటుంది!' అంటూ ఆ పోస్టులో సీఎం వర్ణించారు.

# సినిమా



## హీరో వేణు కామెంట్స్ వైరల్

1999లో స్వయం వరం అనే సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాడు తొట్టెంపూడి వేణు. మొదటి సినిమతోనే మంచి సాలిడ్ హిట్ అందుకున్నాడు. హీరో గానూ ఫుల్ మార్కులు కొట్టేశాడు. ఆ తర్వాత కూడా మనసుపడ్డాను కానీ, చిరునవ్వుతో, వీడెక్కడి మొగుడండి?, హనుమాన్ జంక్షన్, కళ్యాణ రాముడు, పెళ్ళాం ఊరెళితే, ఖుషీ ఖుషీగా, చెప్పవే చిరుగాలి, సదా మీ సేవలో, అల్లరే అల్లరి, బహుమతి, గోపి గోపిక గోదావరి ఇలా పలు హిట్ సినిమాల్లో నటించాడు వేణు. రాజేంద్రప్రసాద్ తరహాలోనే కామెడీ హీరోగా తెలుగు ఆడియెన్స్ కు బాగా చేరువయ్యాడు. ఓ వైపు హీరోగా సినిమాలు చేస్తూనే వెంకటేష్ చింతకాలయ రవి, ఎన్టీఆర్ దమ్ము లాంటి సినిమాల్లో సహాయక నటుడిగానూ మెప్పించాడు వేణు. అయితే 2013 తర్వాత ఇండస్ట్రీకి పూర్తిగా దూరమైపోయాడు వేణు. చేసిన సినిమాలన్నీ ఫెయిల్ అవ్వడంతో కొద్దిగా గ్యాప్ తీసుకున్నాడు. అయితే 2022లో రామారావు ఆన్ డ్యూటీ సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చాడీ ట్యాలెంటెడ్ హీరో. మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన ఈ సినిమాలో ఆయన సీఐ మురళి అనే పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించాడు. సినిమాలో వేణుకు స్క్రీన్ స్పేస్ బాగానే దక్కినప్పటికీ రిజల్ట్ మాత్రం దెబ్బేసింది. రామారావు ఆన్ డ్యూటీ సినిమా బాక్సాఫీస్ వద్ద ఘోర పరాజయాన్ని చవిచూసింది. దీంతో తన రీఎంట్రీ ఘనంగా ప్రారంభించాలనుకున్న వేణు బాగా నిరాశ చెందాడు.అయితే రామారావు ఆన్ డ్యూటీ సినిమాపై ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేశాడు వేణు తొట్టెంపూడి. ఆ చిత్ర దర్శకుడు, నిర్మాత తనను ఇబ్బంది పెట్టడం వల్లే తనకు ఇష్టం లేకపోయినా, మొహమాటానికి పోయి ఆ పాత్ర చేయాల్సి వచ్చిందని షాకింగ్ విషయం బయట పెట్టాడు' నిజానికి నేను చాలా కాలం తర్వాత వెండితెరపైకి వస్తున్నప్పుడు చాలా బెటర్ క్యారెక్టర్‌తో రావాలని ప్లాన్ చేసుకున్నాను. కానీ రామారావు ఆన్ డ్యూటీ సినిమా దర్శకుడు, నిర్మాత నన్ను తీవ్రంగా పెట్టారు. నాకు ఆ పాత్ర చేయడం అస్సలు ఇష్టం లేదు. అయినా కేవలం మొహమాటానికి పోయి ఓకే అనాల్సి వచ్చింది. ఒక్కోసారి ఇండస్ట్రీలో ఇలాంటి మొహమాటాల వల్ల సినిమాలు చేయాల్సి వస్తుంది. మూవీ సక్సెస్ అయితే ఒకే. ఫలితం తేడా కొడితే కెరీర్ మళ్లీ వెనక్కి అడుగు వేస్తుంది' అని వేణు చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి.



# పచ్చ యాలకులు, నల్ల యాలకులు..

భారతీయ వంటకాల్లో మసాలా దినుసులకు ఎంతో ప్రాధాన్యత ఉంది. అందులోనూ 'యాలకులు' అనగానే మనకు వెంటనే నోరూరించే స్వీట్లు, ఘుమఘుమలాడే బిర్యానీలు గుర్తుకు వస్తాయి. ఆహారానికి మంచి ఫ్లేవర్‌ను ఇవ్వడంలో యాలకులను మించిన సుగంధ ద్రవ్యం మరొకటి లేదు. అయితే యాలకుల్లో మనం ప్రధానంగా రెండు రకాలను చూస్తుంటాం. ఒకటి లేత ఆకుపచ్చ రంగులో ఉండే చిన్న యాలకులు మరొకటి నలుపు లేదా ముదురు గోధుమ రంగులో ఉండే పెద్ద యాలకులు ఈ రెండూ యాలకుల జాతికే చెందినప్పటికీ, వీటి రుచులు, గుణాలు ఆరోగ్య ప్రయోజనాల్లో చాలా వ్యత్యాసం ఉంటుంది. ఆ తేడాలు ఏమిటో ఇప్పుడు వివరంగా చూద్దాం.

రంగు పరిమాణంలో తేడాలు: పచ్చ యాలకులు పరిమాణంలో చాలా చిన్నవిగా, ఆకుపచ్చ రంగులో అందంగా ఉంటాయి. వీటి పైపొర చాలా పలుచగా ఉంటుంది, లోపల చిన్న చిన్న నల్లని గింజలు ఉంటాయి. నల్ల యాలకులు అలా కాదు, ఇవి పరిమాణంలో కాస్త పెద్దవిగా, లావుగా ఉంటాయి. ఇవి ముదురు గోధుమ రంగు లేదా నలుపు రంగులో ఉండి, చాలా గరుకైన మందపాటి పైపొరను కలిగి ఉంటాయి.

రుచి, సువాసనలో వ్యత్యాసం: పచ్చ యాలకుల రుచి కొద్దిగా తీపిగా ఉండి, ఘాటైన మనసుకు ఆహ్లాదాన్నిచ్చే సుగంధభరితమైన వాసనను వెదజల్లుతాయి. కానీ నల్ల యాలకులు కొంచెం ఘాటుగా, ఒక విధమైన పొగ వాసనతో కూడిన గాఢమైన సువాసనను కలిగి ఉంటాయి. వంటకాల్లో వీటి వాడకం ఎలా ఉంటుంది?: పచ్చ యాలకులను సాధారణంగా తీపి పదార్థాలలో (స్వీట్స్) ఎక్కువగా ఉపయోగిస్తారు. పాయసం, ఖీర్, హల్వా, రకరకాల మిఠాయిలు, అలాగే ప్రతిరోజూ తాగే టీ పాలలో మంచి ఫ్లేవర్ కోసం వీటిని వాడుతారు. ఇవి ఆహారానికి అద్భుతమైన సువాసనను,





కొద్దిపాటి తీపిని అందిస్తాయి. మరోవైపు నల్ల యాలకులను మసాలా వంటకాల్లో, ఘాటైన రుచి అవసరమైన కూరల్లో వాడుతారు. బిర్యానీ, పులావ్, దాల్ మఖానీ, నాన్-వెజ్ కూరలు గ్రేవీ కర్రీలలో వీటికి మొదటి ప్రాధాన్యత ఇస్తారు. ఇది వంటకాలకు చాలా విలక్షణమైన మసాలా రుచిని ఇస్తుంది.

ఆరోగ్య ప్రయోజనాలు ఔషధ గుణాలు: చిన్న యాలకులు (పచ్చ యాలకులు) జీర్ణక్రియను మెరుగుపరచడంలో అద్భుతంగా పనిచేస్తాయి. భోజనం తర్వాత వీటిని నమలడం వల్ల నోటి దుర్వాసన పోయి, ఇది ఒక మంచి న్యాచురల్ మౌత్ ఫ్రెషనర్‌గా ఉపయోగపడుతుంది. జలుబు, వికారం నుండి ఉపశమనం కలిగించడంలో కూడా ఇవి సాయపడతాయి. ఇక పెద్ద యాలకుల (నల్ల యాలకులు) విషయానికి వస్తే, ఇవి కూడా జీర్ణ వ్యవస్థను చురుకుగా ఉంచుతాయి. ముఖ్యంగా వీటిలోని వేడి చేసే గుణాలు జలుబు, దగ్గు, గొంతు నొప్పి లేదా గొంతులో గరగర వంటి సమస్యల నుండి వేగంగా ఉపశమనం కలిగిస్తాయి. శ్వాసకోశ సమస్యలకు ఇవి చాలా మేలు చేస్తాయని ఆయుర్వేదం చెబుతోంది.

ధర, లభ్యతలో తేడా: పచ్చ యాలకుల సాగు ఉత్పత్తికి ప్రత్యేక వాతావరణం అవసరం. వాటి ఉత్పత్తి పరిమితంగా ఉంటుంది కాబట్టి, పచ్చ యాలకులు మార్కెట్లో ఎప్పుడూ కాస్త ఖరీదైనవిగానే ఉంటాయి. నల్ల యాలకులు వాటితో పోలిస్తే కొద్దిగా తక్కువ ధరకు లభిస్తాయి. కాబట్టి వీటిని గరం మసాలా ప్యాకెట్లలో విరివిగా ఉపయోగిస్తుంటారు.

ఈ రెండింటిలో ఏది ఉత్తమం?: నిజానికి, ఈ రెండు రకాల యాలకులకు వేర్వేరు ప్రత్యేకతలు, ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. తీపి వంటకాలకు పచ్చ యాలకులు ప్రాణం పోస్తే, మసాలా వంటకాలకు నల్ల యాలకులు రుచిని అమాంతం పెంచుతాయి. ఆరోగ్య పరంగా చూస్తే రెండూ అద్భుతమైనవే. కాబట్టి ఈ రెండింటినీ ఒకదానితో ఒకటి పోల్చలేము. మనం చేసుకునే వంటకాన్ని బట్టి వంటగదిలో ఈ రెండింటికీ సమప్రాధాన్యం ఇవ్వడం ఉత్తమం.

# బొప్పాయి కొనుగోలు చేసే ముందు ఈ విషయాలు గుర్తుపెట్టుకోండి

మార్కెట్‌లో కనిపించే నారింజ రంగు బొప్పాయిలన్నీ అసలైనవి కావు. సహజంగా పండిన బొప్పాయిలు సాధారణంగా పసుపు, ఆకుపచ్చ రంగుల మిశ్రమంతో ఉంటాయి. రసాయనికంగా పండించిన బొప్పాయిలు అసాధారణంగా అందంగా, మచ్చలు లేకుండా అంతా ఒకే రంగులో కనిపిస్తాయి. ఇవి ఆరోగ్యానికి చాలా హానికరం. చెట్టు మీద పండిన బొప్పాయి తొక్క ఎప్పుడూ పూర్తిగా నునుపుగా లేదా జిడ్డుగా ఉండదు. దానిపై చిన్న నల్లటి మచ్చలు ఉంటాయి. అదే కార్బైడ్‌లో పండించిన బొప్పాయి ఉపరితలం చాలా నునుపుగా ఉండి, పసుపు రంగులో పండు మొత్తం ఏకరీతిగా కనిపిస్తుంది. మోసపోకుండా ఉండటానికి కొనుగోలు చేసేటప్పుడు తొక్క ఆకృతిని జాగ్రత్తగా గమనించడం చాలా ముఖ్యం.

సహజంగా పండిన బొప్పాయికి దాని స్వంత తియ్యని సువాసన ఉంటుంది. కానీ రసాయనికంగా పండించిన బొప్పాయిలకు సహజమైన సువాసన ఉండదు. కొన్నిసార్లు చేదు వాసన కూడా వస్తుంది. అందువల్ల కొనే ముందు కాయ వాసన చూడటం మరో ముఖ్యమైన చిట్కా. బొప్పాయి మెత్తదనాన్ని దాని గుంటలున్న వైపున తేలికగా నొక్కి పరీక్షించండి. సహజంగా పండిన బొప్పాయిలు అన్ని వైపులా సమానంగా మెత్తగా, రసవంతంగా ఉంటాయి. కృత్రిమంగా పండించిన బొప్పాయిలు బయట పసుపు రంగులో కనిపించినప్పటికీ, లోపల చాలా గట్టిగా ఉంటాయి. అందువల్ల అవి తినడానికి అంత రుచిగా ఉండవు. సహజంగా పండిన పండు కాండం, దాని చుట్టూ ఉండే భాగం సాధారణంగా కొద్దిగా మెత్తగా, ముడతలు పడి ఉంటుంది. ఒకవేళ బొప్పాయి పండు ప్రకాశవంతమైన రంగులో ఉండి, దాని కాండం చాలా గట్టిగా ఉంటే అది రసాయన ప్రక్రియ ద్వారా పండించబడిందని అర్థం చేసుకోవాలి. కృత్రిమంగా పండించిన పండు కాండం భాగం ఎప్పుడూ సహజంగా ఎండిపోదు.

బొప్పాయిని కోసినప్పుడు దాని గింజలు నల్లగా ఉండి, జెల్లీ లాంటి పొరతో కప్పబడి ఉంటే అది సహజమైన పండుగా గుర్తించాలి. కార్బైడ్‌తో పండించిన బొప్పాయి గింజలు సాధారణంగా తెల్లగా లేదా అపరిపక్వంగా ఉంటాయి. ఎందుకంటే ఆ పండు సహజంగా పోషణ పొందడానికి సమయం ఉండదు. గింజల రంగును చూడగానే అసలైనదానికి,



నకిలీదానికి మధ్య తేడా స్పష్టంగా తెలుసుకోవచ్చు. సహజంగా పండిన బొప్పాయి లోపలి భాగం ముదురు నారింజ రంగులో ఉండి, ప్రతి భాగం మెత్తగా, రసవంతంగా ఉంటుంది. కానీ రసాయనాలతో శుద్ధి చేసిన బొప్పాయిని కోసినప్పుడు, దాని లోపలి భాగం పాలిపోయి చాలా గట్టిగా ఉన్నట్లు కనిపిస్తుంది. ఈ రకమైన బొప్పాయి రుచి చప్పగా, ఏమాత్రం తీపి లేకుండా ఉంటుంది. ప్రకారం కార్బైడ్ నుండి విడుదలయ్యే వాయువు శరీరానికి చాలా ప్రమాదం. ఇది జీర్ణ సమస్యలను కలిగిస్తుంది. కాబట్టి, కేవలం దాని రూపాన్ని చూసి కాకుండా దాని నాణ్యతను బట్టి సరైన బొప్పాయిని కొనుగోలు చేయండి. తద్వారా మీ కుటుంబాన్ని ఆరోగ్యంగా ఉంచుకోండి.

# హెల్తీగా ఉండాలంటే ఈ టిప్స్ పాటించాల్సిందే



సాంకేతిక విప్లవం పుణ్యమా అని ప్రస్తుతం ఇంట్లోనే ఉండి పని చేసే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ఆఫీసు వాతావరణానికి దూరంగా, మనకు నచ్చిన చోట కూర్చుని పని చేసే వెసులుబాటు ఉన్నప్పటికీ, దీని వల్ల శారీరక శ్రమ తగ్గిపోతోంది. గంటల తరబడి ఒకే చోట కూర్చుని ఉండటం, సమయానికి ఆహారం తీసుకోకపోవడం వంటి కారణాల వల్ల చాలామంది అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. ముఖ్యంగా బరువు పెరగడం, జీర్ణక్రియ మందగించడం వంటి సమస్యలు వర్క్ ఫ్రమ్ హోమ్ బాధితుల్లో ఎక్కువగా కనిపిస్తున్నాయి. మారుతున్న ఈ జీవనశైలికి అనుగుణంగా మన డైట్‌లో మార్పులు చేసుకోవడం ఇప్పుడు అత్యంత ఆవశ్యకం.

ఆహార రహస్యాలు మొదటిది 'అట్కిన్స్ డైట్'. దీనిని న్యూట్రిషన్ నిపుణుడు రాబర్ట్ అట్కిన్స్ రూపొందించారు. బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఒక గొప్ప మార్గం. ఇందులో ఏ ఆహార పదార్థాలు తీసుకోవాలో, ఏవి వద్దో స్పష్టమైన జాబితా ఉంటుంది. శరీరంలో ఇన్సులిన్ స్థాయిలను సమతుల్యం చేయడంలో ఇది కీలకంగా పనిచేస్తుంది. వర్క్ ఫ్రమ్ హోమ్ వల్ల కలిగే అనవసరపు ఆకలిని తగ్గించడానికి ఇది తోడ్పడుతుంది. ఇక రెండవది 'ఆయుర్వేద ఆహారం'. ప్రస్తుత కాలంలో పని ఒత్తిడి వల్ల చాలామంది బరువు పెరుగుతున్నారు. ఈ డైట్ కేవలం ఆహారంపైనే కాకుండా మానసిక స్థితిపై కూడా దృష్టి పెడుతుంది. శరీరంలోని ఎనర్జీలను బ్యాలెన్స్ చేస్తూ తీపి, పులుపు, వగరు వంటి షడ్రుచుల సమ్మేళనంతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం దీని ప్రత్యేకత.

వెజిటేరియన్ డైట్ మరో అద్భుతమైన మార్గం 'వెజిటేరియన్ డైట్'. శాఖాహారంలో ఉండే పీచు పదార్థం (ఫైబర్) జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. గంటల తరబడి కూర్చుని ఉండటం వల్ల కలిగే మలబద్ధకం వంటి సమస్యలను ఇది నివారిస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ప్రస్తుత పరిస్థితుల్లో శాఖాహారం తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సిన శక్తి అందుతూనే బరువు అదుపులో ఉంటుంది. వీటితో పాటు పని మధ్యలో చిన్నపాటి విరామాలు తీసుకుంటూ నీరు పుష్కలంగా తాగడం అలవాటు చేసుకోవాలి. ఆహార నియమాలు పాటిస్తూనే రోజూ కొంత సమయం శారీరక శ్రమకు కేటాయించడం వల్ల వర్క్ ఫ్రమ్ హోమ్ లైఫ్ స్టైల్‌ను మరింత ఆరోగ్యకరంగా మార్చుకోవచ్చు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:1-94 nekunampuram,pokur,Prakasam,andhrapradesh 523113Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

**జర్నలిస్టులు కావలెను**

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక
గత 15 సంవత్సరాలుగా పత్రికా
రంగంలో ప్రత్యేక గుర్తింపు
కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన
పత్రికలో పనిచేసేందుకు
ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు
కావలెను.

క్రిష్ణా

APTEL/25/A2844

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 176 శుక్రవారం 22- 05 - 2026 పేజీలు : 4 వెల. 2


**రిపోర్టర్లు కావలెను**

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు
98497 07349




ఈ నెల 23 వ తేదీన అనగా శనివారం రోజున పల్నాడు జిల్లా క్రోసూరు మండలం లో క్రైమ్ కౌంటర్ దిన పత్రిక ఎడిటర్ మరియు CEO గారైన గౌరవ కటికల వర ప్రసాద్ గారి గృహం నందు జరుగనున్న వారి ప్రియతమ తండ్రి కీ. శే. కటికల నాగయ్య గారి పెద్ద ఖర్మ కార్యక్రమం జరుగును కావున పాత్రికేయులు అందరం ఈ కార్యక్రమానికి వచ్చి వారి కుటుంబాన్ని దర్శించి మీ వెనుక మేమున్నాము అని ధైర్యం చెప్పి వారికి వారి కుటుంబానికి ఓదార్పు అందిద్దాం మరియు కీ. శే. కటికల నాగయ్య గారి పవిత్ర ఆత్మకు నివాళులర్పిద్దాం.

## కష్ట కాలం లో వెంట వచ్చి నిలబడేవాడే నిజమైన స్నేహితుడు....



# తాగునీటి నాణ్యతపై రాజీ పడొద్దు.

**క్రైం కౌంటర్ న్యూస్ మే 21:** తాగునీటి నాణ్యతపై రాజీపడొద్దని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ ఉన్నతాధికారులతో ఈరోజు(గురువారం) సచివాలయంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో పలు కీలక అంశాలపై డిప్యూటీ సీఎం చర్చించారు. నెల రోజుల్లోగా ఫిల్టర్ బెడ్ల క్లీనింగ్ పూర్తి కావాలని సూచించారు. పనులు పూర్తయ్యేలా కలెక్టర్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. గృహ అవసరాలకూ పూర్తి స్థాయిలో శుద్ధి చేసిన నీటిని వినియోగించాలని నిర్దేశించారు.

ఫిల్టర్ బెడ్లను నెలరోజుల్లో శుభ్రం చేయాలి..

వసతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో నీటి నాణ్యత పరిశీలనకు ఎఫ్‌టీకే కిట్లను ఏర్పాటు చేయాలని పవన్ కల్యాణ్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి నాణ్యతను పెంచడానికి, ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రతి పంచాయతీలో ఉన్న ఫిల్టర్ బెడ్లను నెలరోజుల్లో శుభ్రం చేయాలని ఆదేశించారు. ఈ తాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై స్వయంగా ప్రతి నెల ప్రత్యేకంగా సమీక్షిస్తామని తెలిపారు. పనుల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించొద్దని ఆదేశించారు. ప్రభుత్వం ఆమోదించిన మరో 7 మల్టీ విలేజ్ స్కీమ్స్ తాగునీటి పనులకు సంబంధించిన ముందస్తు ప్రక్రియలను తొందరగా పూర్తి చేసి, వెంటనే వాటిని క్షేత్రస్థాయిలో ప్రారంభించాలని పవన్ కల్యాణ్ మార్గనిర్దేశం చేశారు.

# గుంటూరు ప్రభుత్వ విద్యార్థులతో ఉపరాష్ట్రపతి భేటీ..



**క్రైం కౌంటర్ న్యూస్ మే 21:** భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌ను గుంటూరు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఢిల్లీలో కలిశారు. విద్యా పర్యటనలో భాగంగా 41 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బృందం ఢిల్లీ వచ్చారు. విద్యార్థుల బృందంలో 27 మంది విద్యార్థినులు ఉండటంపై ఉపరాష్ట్రపతి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినుల సంఖ్య పెరగడం దేశంలో పెరుగుతున్న 'నారీ శక్తి'కి నిదర్శనమని ఉపరాష్ట్రపతి వ్యాఖ్యానించారు. తరగతి గదుల దాటి విద్యార్థులు నేర్చుకోవడానికి, వారి ఆలోచనలు విస్తృతం కావడానికి ఇలాంటి పర్యటనలు దోహదపడతాయని పేర్కొన్నారు. కష్టాలు మనుషులను మరింత బలంగా, ఆత్మవిశ్వాసంతో మార్చుతాయని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను చూసి విద్యార్థులు అధైర్యపడకూడదని.. విద్యే విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దుతుందని చెప్పుకొచ్చారు.దేశంలోని ఎందరో గొప్ప శాస్త్రవేత్తలు, నాయకులు ప్రభుత్వ పాఠశాలల నుంచే వచ్చారని సీపీ రాధాకృష్ణన్ ప్రస్తావించారు. తాను కూడా తమిళ మీడియంలో ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నానని తెలిపారు. జీవితాలను మార్చడానికి, కుటుంబాలను ఉన్నతీకరించడానికి విద్యే అత్యంత శక్తివంతమైన సాధనమని ఉద్ఘాటించారు. ప్రభుత్వ పాఠశాలలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని.. వాటి బలోపేతంపై ఎంపీలు, ఎమ్మెల్యేలు దృష్టిపెట్టాలని సూచించారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించిందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో 'వికసిత్ భారత్' వైపు దేశం అడుగులు వేస్తోందని తెలిపారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే భారత్ సంకల్పంలో విద్యార్థుల కలలు ఎంతో కీలకమని చెప్పుకొచ్చారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి... డ్రగ్స్, ఇతర హానికరమైన వ్యసనాలకు.. సోషల్ మీడియా అతిగా వాడటానికి విద్యార్థులు దూరంగా ఉండాలని సీపీ రాధాకృష్ణన్ దిశానిర్దేశం చేశారు. క్రీడలు, పుస్తక పఠనం, సృజనాత్మకతపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు ఉపరాష్ట్రపతి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గల్లా మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల విజయం కోసం ఉపరాష్ట్రపతి మూడు సూత్రాలను సూచించారు.

# సీనియర్ పాత్రికేయుడు విజయ కుమార్ మృతి..



ఏలూరు జిల్లా ముదినేపల్లి::::: క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి:::: సీనియర్ పాత్రికేయుడు విజయ కుమార్ మృతి...పలువురు సంతాపం ముదినేపల్లి మండలానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు, ఏ.పీ.యూ.డబ్ల్యూ.జే.జిల్లా కార్యవర్గ సభ్యుడు వనాబత్తిన విజయ కుమార్ (63) వడదెబ్బకు గురై గురువారం మృతి చెందారు. గత మూడు దశాబ్దాలుగా ప్రముఖ దినపత్రికల్లో విలేఖరిగా పనిచేసి ప్రస్తుతం విశాలాంధ్ర దినపత్రిక విలేకరిగా కొనసాగుతున్నారు. వడదెబ్బకు గురైన విజయ కుమార్ ను గుడివాడ ఆసుపత్రికి తరలిస్తుడంగా మార్గం మధ్యలో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విజయ కుమార్ అంతిమయాత్ర ముదినేపల్లిలోని అంబేద్కర్ నగర్ లోని స్వగృహం నుంచి శుక్రవారం ఉదయం జరుగుతుందని చెప్పారు. విజయ కుమార్ కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మరణ వార్త తెలిసిన వెంటనే పలువురు అధికారులు, వివిధ పార్టీలకు చెందిన మండలంలోని నేతలు, ముదినేపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు , కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# అనర్హుల ఓట్లకు చెక్ పెట్టి జాబితా శుద్ధి

## అక్రమ, నకిలీ, మృతుల ఓట్ల తొలగింపే లక్ష్యం

## ఈ నెల 26న రాజకీయ పార్టీలతో సమావేశం

క్రైం కౌంటర్ న్యూస్ మే 21: రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియను అత్యంత పారదర్శకంగా చేపడతామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ స్పష్టం చేశారు. ఇంటింటి సర్వే ద్వారా మృతులు, నకిలీ, అక్రమంగా చేరిన పేర్లను తొలగిస్తామని తెలిపారు. ఒక్క నిజమైన ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగించకుండా కఠిన ధ్రువీకరణ చేపడతామని చెప్పారు. బుధవారం అమరావతి సచివాలయంలో ఆయన 'ఆంధ్రజ్యోతి'తో ప్రత్యేకంగా మాట్లాడారు. 'ఓటరు జాబితాలో అనర్హులకు చోటుండకూడదు, అర్హులను జాబితా నుంచి తప్పించకూడదనే లక్ష్యంతో ఎన్యుమరేషన్ చేపడతాం. రాష్ట్రవ్యాప్తంగా 46,397 మంది బీఎల్‌వోలు జూన్ 15 నుంచి జూలై 14 వరకు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల సర్వే చేపడతారు. ఈ సందర్భంగా ప్రతి ఓటరుకు రెండు ఎన్యుమరేషన్ ఫాంలు ఇస్తారు. వాటిలో ఒక ఫాంను ఓటరు స్వయంగా పూర్తిచేసి ఇవ్వాలి. ఇక రెండోదానిపై బీఎల్‌వో సంతకం చేసి ఎక్నాలెడ్జ్‌మెంట్‌గా ఓటరుకు ఇస్తారు. జూలై 21న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేస్తాం. అనంతరం నెల రోజుల పాటు క్లెయిములు, అభ్యంతరాలు స్వీకరిస్తాం. అనర్హులకు నోటీసులు జారీ చేసి రెండు నెలల్లో వాటిని పరిష్కరిస్తాం. ఈ దశలన్నీ పూర్తయిన తర్వాత సెప్టెంబరు 22న తుది ఓటర్ల జాబితాను ప్రకటిస్తాం' అని ఆయన వెల్లడించారు. 2002లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఇంటెన్సివ్ రివిజన్ తర్వాత విభజిత రాష్ట్రంలో తొలిసారిగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ జరుగుతోంది. ఈ ఏడాది జూలై 1ని ఎస్ఐఆర్‌కు క్వాలిఫయింగ్ తేదీగా ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. 2002 ఓటర్ల జాబితాలో ఉన్న ఓటర్లు డీమ్డ్ టూ బీ ఎలక్టోరల్ కింద కొనసాగుతారు. వీరంతా ఎన్యుమరేషన్ ఫాం పూర్తిచేసి బీఎల్‌వోలకు అందించాలి. 2002 ఓటర్ల జాబితాలో లేకుండా ప్రస్తుత జాబితాలో ఉన్న వారు ఎన్యుమరేషన్ ఫాంతో పాటు ఎన్నికల సంఘం ప్రకటించిన 12 ధ్రువీకరణ పత్రాల్లో ఏదైనా ఒకదాన్ని జత చేసి ఇవ్వాల్సి ఉంటుంది.

రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభం కాకముందే ప్రీ మ్యాపింగ్ నిర్వహించామని వివేక్ యాదవ్ తెలిపారు. 'ప్రస్తుతం ఉన్న జాబితా ప్రకారం ఏపీలో 4,16,18,359 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 2,68,86,239 (64.6శాతం) మంది 2002 నాటి 'సర్'లో నమోదయ్యారు. మరో 1,47,32,120 మంది ఆ తర్వాత ఓటర్లుగా నమోదు చేసుకొని ప్రస్తుత జాబితాలో ఉన్నారు.

బీఎల్‌వోల పాత్ర ఇదీ.. రాష్ట్రవ్యాప్తంగా 46,397 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ప్రతి కేంద్రం పరిధిలో 1,000 నుంచి 1,200 ఓట్లకు మించకుండా హేతుబద్ధీకరిస్తారు. జూలై 14 నాటికి ఈ ప్రక్రియ పూర్తవుతుంది. సర్‌లో భాగంగా ప్రతి బీఎల్‌వో తమ బూత్ పరిధిలోని ప్రతి ఇంటికి మూడుసార్లు తప్పనిసరిగా వెళ్తారు. ఆ సమయంలో కొంతమంది కుటుంబ సభ్యులు ఇంటి వద్ద ఉండకపోవచ్చు. వలస వెళ్లి ఉండొచ్చు. అలాంటి సందర్భంలో ఆ కుటుంబంలో మిగిలినవారు వారి ఎన్యుమరేషన్ ఫాంతో వివరాలు పూర్తిచేసి సంతకం చేసి బీఎల్‌వోకు ఇవ్వవచ్చు. వారు ఆ పత్రాలు తీసుకుని సమగ్ర విచారణ చేస్తారు. ఒకవేళ ఇంటికి తాళం వేసి ఉన్నావెంటనే ఓటు తొలగించరు. పొరుగు వారి నుంచి కూడా సమాచారం సేకరిస్తారు. దీనికి సంబంధించి బీఎల్‌వో నుంచి ఈఆర్‌వో వరకు ఒక విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించాం.

రాజకీయ పార్టీలతో సమన్వయం

పోలింగ్ బూత్‌లకు బూత్ లెవల్ ఏజెంట్( బీఎల్ఏ)ను రాజకీయ పార్టీలు నియమించుకుంటే బీఎల్‌వోలతో సమన్వయం పెరుగుతుంది. బీఎల్ఏలకు సర్‌పై శిక్షణ ఇస్తాం. ఇప్పటి వరకూ 68,868 మంది బీఎల్ఏల జాబితాలను పార్టీలు అధికారులకు అందించాయి. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. మండల స్థాయిలో ఈఆర్వోలు, జిల్లాస్థాయిలో డీఈవోలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో ఈ నెల 26న సీఈవో కార్యాలయంలో సమావేశం ఉంటుంది.

సర్‌పై ఓటర్లకు అవగాహన

సర్ ప్రక్రియపై సందేహాలు వస్తే ఓటర్లు వెంటనే బీఎల్‌వోలను సంప్రదించవచ్చు. ప్రింట్, ఎలక్ట్రానిక్స్ మీడియా, సోషల్ మీడియా ప్లాట్‌ఫాంల ద్వారా కూడా అవగాహన కల్పిస్తాం. ఇంటింటి సర్వేకు వెళ్లినప్పుడు ఓటర్లకు ఉన్న అనుమానాలు నివృతి చేయాలని బీఎల్‌వోలకు సూచించాం. నిజమైన ఓటర్లను జాబితా నుంచి తొలగించే ప్రసక్తే లేదు. డీఈవో, ఈఆర్‌వో, బీఎల్‌వోలతో పాటు సర్‌లో భాగస్వాములైన ప్రతి అధికారికి ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పాం.

# ఎండ దెబ్బకు భీతిల్లుతున్న ప్రజలు



క్రైం కౌంటర్ న్యూస్ మే 21: దేశంలో అనేక రాష్ట్రాలు ఎండలు, వడగాడ్పులతో ఉక్కిరిబిక్కిరవుతున్నాయి. భానుడి భగభగలతో రాష్ట్రం కూడా నిప్పుల కొలిమిలా మారింది. ఈ నెల 24వ తేదీ వరకు అనేక రాష్ట్రాల్లో (ఏపీలో కోస్తాలోని అనేక ప్రాంతాలు, రాయలసీమలో పలు ప్రాంతాలు) వడగాడ్పులు కొనసాగుతాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటి నమోదవుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. బుధవారం రాష్ట్రంలో ఎండ తారెత్తించింది. ఈ వేసవి సీజన్‌లోనే అత్యధికంగా పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో 47.6 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయింది. కృష్ణా జిల్లా కంకిపాడు, మార్కాపురంజిల్లా నందనమారెళ్లలో 46.1, పశ్చిమగోదావరి జిల్లా తణుకులో 46, బాపట్ల జిల్లా కొల్లూరు, ఎన్టీఆర్ జిల్లా తొర్రగుడిపాడులో 45.9, ఏలూరు జిల్లా ఆగిరిపల్లిలో 45.7, ప్రకాశం జిల్లా కొండపిలో 45.6, తూర్పుగోదావరి జిల్లా చిట్యాలలో 45.5, నెల్లూరు జిల్లా గూడూరులో 45.4, పోలవరం జిల్లా కూనవరంలో 45, గుంటూరు జిల్లా పాంద్రపాడులో 44.8, కోనసీమ జిల్లా రామచంద్రాపురంలో 44.5, అనకాపల్లి జిల్లా మాకవరపాలెలం, తిరుపతి జిల్లా పూలతోటలో 44.4, విశాఖ జిల్లా ములగాడలో 43.6, కాకినాడ జిల్లా కాజులూరులో 43.5, నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో 43.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కోస్తా, రాయలసీమల్లోని 11 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటాయి. 18 జిల్లాల పరిధిలోని 204 మండలాల్లో 43 డిగ్రీల పైన ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. తీర ప్రాంతాల్లో అనేక చోట్ల 40 డిగ్రీల మార్కు దాటింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 4-7 డిగ్రీలు అధికంగా నమోదయ్యాయి. పల్నాడు జిల్లాలో 23 మండలాలు, కృష్ణాలో 21, ప్రకాశం, ఏలూరు జిల్లాల్లో 20 చొప్పున, బాపట్లలో 17, నెల్లూరులో 16, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో 15 చొప్పున, మార్కాపురం జిల్లాలో 12 మండలాల్లో ఎండ తీవ్రత ఎక్కువగా కనిపించింది. రానున్న నాలుగు రోజులు కూడా ఇదే వాతావరణం కొనసాగే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది.

అరేబియా సముద్రం నుంచి కేరళ, కర్ణాటక, కోస్తాంధ్ర మీదుగా బంగాళాఖాతం వరకు విస్తరించిన ఉపరితలద్రోణి ప్రభావంతో కోస్తా, రాయలసీమల్లో బుధవారం అక్కడక్కడా ఈదురుగాలులతో వర్షాలు కురిశాయి. గురువారం కూడా రాష్ట్రంలోని 74 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 232 మండలాల్లో వడగాడ్పులు వీస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. రాయలసీమలో పలుచోట్ల, కోస్తాలో అక్కడక్కడా గంటకు 50 నుంచి 60, అప్పుడప్పుడూ 70 కి.మీ. వేగంతో బలమైన గాలులతో వర్షాలు కురుస్తాయని తెలిపింది.

ఎండ దెబ్బకు భీతిల్లుతున్న ప్రజలు

రాష్ట్రవ్యాప్తంగా ఎండలు తారెత్తించడంతో ప్రజలు భీతిల్లారు. భానుడి ప్రతాపానికి వడగాడ్పులు తోడవడంతో విలవిల్లాడారు. ఉదయం 7 గంటల నుంచే ఎండ తీవ్రత మొదలవడంతో ఇళ్లకే పరిమితమయ్యారు. ఉమ్మడి పశ్చిమగోదావరి, పల్నాడు, నెల్లూరు, కృష్ణా జిల్లాల్లో చాలాచోట్ల బిజీ రోడ్లు, మార్కెట్లు, రద్దీ ప్రాంతాలు 10 గంటలకే నిర్మానుష్యంగా మారాయి. చాలామంది పగటి పూట ప్రయాణాలు రద్దు చేసుకోవడంతో బస్సులు, ప్రైవేటు వాహనాలు ఖాళీగా కనిపించాయి. వ్యాపారులు కూడా మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు షాపులు మూసి ఉంచుతున్నారు.

ఆకస్మిక వరదలు వచ్చే ప్రమాదం

కేంద్ర సూచనలతో తుఫాన్లు, వరదలు ఎదుర్కోండి: కేంద్ర జలసంఘం

ఆకస్మిక వరదలు వచ్చే ప్రమాదం ఉందని కేంద్ర జలసంఘం దక్షిణాది రాష్ట్రాలను హెచ్చరించింది. కేంద్ర ప్రభుత్వ వెబ్‌సైట్‌లను అనుసరిస్తూ, అందులోని సూచనలు పాటిస్తూ.. తుఫానులు, వరదలను సమర్థవంతంగా ఎదుర్కోవాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళకు సూచించింది. బుధవారం సీడబ్ల్యూసీ, కేంద్ర వాతావరణ శాఖ, రాష్ట్రాల జలవనరుల శాఖ అధికారులతో వెబ్‌నార్ విధానంలో సమీక్ష నిర్వహించింది. అప్రమత్తంగా ఉండాలి: సత్యకుమార్

రాష్ట్రంలో ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున ప్రజలు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ సూచించారు. బుధవారం సచివాలయంలో 'ఎండల తీవ్రత - సన్నద్ధత'పై ఆయన సమీక్షించారు. ప్రభుత్వం జారీచేసే హెచ్చరికలు, వైద్యుల సూచనలు పాటించాలని ప్రజలకు సూచించారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య వడగాల్పులు, ఎండ తీవ్రత విపరీతంగా ఉంటుందని, ఆ సమయంలో బయట తిరగొద్దని చెప్పారు. ఆరోగ్యశాఖ సిబ్బంది వడదెబ్బ బాధితులకు వైద్యం అందించేందుకు అన్నిరకాల ఏర్పాట్లు చేసుకుని సన్నద్ధంగా ఉండాలన్నారు.

ఏడు రోజులు ప్రత్యేక చర్యలకు మెమో

రాష్ట్రంలో తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆదేశాలు జారీచేసింది. అన్ని శాఖల సమన్వయంతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ముఖ్యకార్యదర్శి కాంతిలాల్‌దండే అధికారులకు మెమో జారీచేశారు.

# అక్రమాల కట్టడికి కొత్తగా డిజిటల్ విధానం



క్రైం కౌంటర్ న్యూస్ మే 21: ఎరువుల అమ్మకాల్లో అక్రమాలకు చెక్ పెట్టడానికి ప్రభుత్వం డిజిటల్ విధానం అమల్లోకి తెస్తోంది. అక్రమ తరలింపు, వ్యవసాయేతర వినియోగం, బ్లాక్ మార్కెటింగ్, అవసరానికి మించి కొనుగోళ్లను నియంత్రించే లక్ష్యంతో యాప్‌ను రూపొందించింది. కౌలురైతులతో సహా అసలైన సాగుదారులకు రాయితీ ఎరువులను అందించడానికి, ఎరువుల వినియోగాన్ని సమర్థవంతంగా పర్యవేక్షించడానికి ఈ డిజిటల్ వ్యవస్థను వ్యవసాయశాఖ తెచ్చింది. ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ సిస్టం(ఏపీఎయిమ్స్) 2.0 ద్వారా ఎరువుల పంపిణీ వ్యవస్థను అభివృద్ధి చేసింది. దీంతో రైతులు తమకు కావాల్సిన ఎరువుల్ని ముందుగానే యాప్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ప్రతి రైతుకు సీజన్‌లో గరిష్ఠంగా 50 బస్తాల ఎరువులు అందేలా ఈ ఏపీఎయిమ్స్ యాప్‌ను రూపొందించారు. జాతీయ స్థాయిలో ఐఎ?ఫఎంఎస్ పోర్టల్‌తో అనుసంధానం చేస్తూ, ఈ యాప్‌ను రైతులకు అందుబాటులోకి తెస్తున్నారు. ఈ యాప్‌లో ఎరువులు బుక్ చేసుకుంటే.. ఎమ్మార్పీ ప్రకారం సొమ్మును ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ షాపులో చెల్లించవచ్చు. పంట దశను బట్టి యాప్ ద్వారా టోకెన్ జారీ అవుతుంది. టోకెన్ ఉంటేనే ఎరువును తీసుకునే అవకాశం ఉంటుంది. రైతులు కావాల్సిన ఎరువులను సమీప డీలర్ వద్ద డెలివరీ తీసుకునే వెసులుబాటు ఉంటుందని అధికారులు తెలిపారు. దీని వల్ల యూరియా, డీఏపీ వంటి ఎరువుల డిమాండ్‌పై వ్యవసాయశాఖకు కచ్చితమైన సమాచారం అందుతుంది. అలాగే ఈ-పంట నమోదు ప్రామాణికంగా ఎంత విస్తీర్ణంలో రైతులు పంటలు వే?శారో.. ఎరువులు ఎంత కొనుగోలు చేశారో కూడా తెలుస్తుంది. దీన్ని బట్టి వచ్చే ఏడాది ఎరువుల ప్రణాళిక తయారు చేయడం సులభం అవుతుంది. రానున్న ఖరీఫ్ సీజన్ నుంచే కొత్త విధానం అమలు చేయనున్నారు.

రాష్ట్రంలో రానున్న ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగుకు అవసరమైన అన్ని రకాల ఎరువులు జూలై నెల వరకు సరిపడా నిల్వలున్నట్లు వ్యవసాయశాఖ ప్రభుత్వానికి తాజాగా నివేదించింది. ఖరీఫ్ సాగు కోసం రాష్ట్రానికి వివిధ రకాల రసాయన ఎరువులు 18.09 లక్షల టన్నులు కేంద్రం కేటాయించింది. ఇందులో యూరియా 7.5, డీఏపీ 2.5, ఎంవోపీ 0.99, కాంప్లెక్స్ 6.1, ఎస్ఎస్పీ 1.00 లక్షల టన్నుల కేటాయించింది. గత ఏప్రిల్ నాటికి ప్రారంభనిల్వ 7.13 లక్షల టన్నులు ఉండగా, 2.34లక్షల టన్నులు ఇప్పటికే సరఫరా అయ్యింది. దీంతో 9.47లక్షల టన్నుల ఎరువులు అందుబాటులోకి వచ్చాయి. ఇందులో ఏప్రిల్, మే నెలల్లో 1.14 లక్షల టన్నులు అమ్ముడుపోయాయని అధికారులు చెప్తున్నారు. ఈనెల 17 నాటికి 8.93 లక్షల టన్నుల ఎరువుల లభ్యత ఉంది. గత మూడేళ్లలో ఖరీఫ్ సీజన్‌లో సగటు అమ్మకాలు 16.28 లక్షల టన్నులుగా రికార్డయింది. కాగా, ఈనెల 17 నాటికి మే నెల ప్రణాళిక, సరఫరా, అమ్మకాలను పరిశీలిస్తే.. అన్ని రకాల ఎరువులు గత మూడేళ్ల సగటు అమ్మకాలు 78,491 టన్నులుగా రికార్డయింది. ఏప్రిల్, మే నెలల్లో వ్యవసాయ పంటలు లేకపోయినా.. కూరగాయలు, ఇతర ఉద్యాన పంటలకు రైతులు కొనుగోలు చేస్తున్నారని డీలర్లు చెప్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 2.63 లక్షల టన్నుల యూరియా, 95 వేల టన్నుల డీఏపీ నిల్వలున్నాయి. ఇవన్నీ జూలై నెల వరకు సరిపోతాయని అధికారులు చెప్తున్నారు. యూరియా పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా 10 రోజుల వ్యవధి ప్రణాళిక విధానాన్ని అమలు చేస్తోంది. యూరియా, డీఏపీ నిల్వలు కనీసం 21 రోజులకు సరిపడా ఉంచుతున్నట్లు అధికారులు తెలిపారు. ఖరీఫ్‌కు అవసరమైన యూరియా పరిమాణంలో 45 శాతం ఇప్పటికే అన్ని జిల్లాలకు సరఫరా చేశారు.వ్యవసాయ గ్రేడ్ యూరియాను దుర్వినియోగం చేసే అవకాశం ఉన్న పరిశ్రమలను అధికారులు తరచూ తనిఖీ చేస్తున్నారు. ఇందులో ప్లైవుడ్, పెయింట్, ఇథనాల్, పశువుల మేత, టెక్స్‌టైల్ తదితర రంగాల పరిశ్రమలున్నాయి. అయితే ఏపీకి కేటాయించిన యూరియా పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, ఒడిశాకు అక్రమంగా రవాణా అవుతున్నట్లు అధికారులు గతంలోనే గుర్తించారు. రైతులకు అవసరం లేని రకాలను కూడా డీలర్లు అమ్ముతున్నట్లు ఫిర్యాదులున్నాయి. గత మూడేళ్ల సగటు అమ్మకాలతో పోల్చి, ప్రస్తుత సంవత్సరంలో యూరియా, డీఏపీ అధికంగా విక్రయించిన డీలర్లను విచారించి, చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇలాంటి ఉదంతాలు నంద్యాల, కర్నూలు, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో ఎక్కువగా నమోదవుతున్నాయి. దీనిపై చట్టప్రకారం కఠిన చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించిన 76 మంది డీలర్ల లైసెన్సులను అధికారులు సస్పెండ్ చేశారు. అలాగే రూ. 5.41 కోట్ల విలువైన 2,642 టన్నుల ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేశామని అధికారులు చెబుతున్నారు.

ఎరువులు పక్కదారి పట్టిస్తే.. డీలర్ లైసెన్సు రద్దు: అచ్చెన్నరైతులకు అందాల్సిన ఎరువులను పక్కదారి పట్టిస్తే డీలర్ల లైసెన్సులు రద్దు చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు. ఎరువులను వ్యవసాయేతర అవసరాలకు మళ్లించడం, బ్లాక్ మార్కెటింగ్, అక్రమంగా నిల్వ చేయడం, ఇతర ప్రాంతాలకు తరలించడం వంటి వ్యవహారాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందన్నారు. రైతుల ప్రయోజనాలను దెబ్బతీసే ఇలాంటి చర్యలను అత్యంత తీవ్రంగా పరిగణిస్తామని ఒక ప్రకటనలో మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని డీలర్లు, గోదాములు, రవాణా కేంద్రాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, విజిలెన్స్ నిఘా పెట్టాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్ మనజీర్ జిలానీని ఆదేశించారు. డీలర్లు ఎరువులు పక్కదారి పట్టించినట్లు రుజువైతే లైసెన్సులు రద్దు చేసి, క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ అక్రమాలకు కారణమయ్యే వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యంపైనా విచారణ జరపాలన్నారు. జిల్లాల వారీగా ఎరువుల నిల్వలపై రోజు వారీ పర్యవేక్షణ చేపట్టాలన్నారు.

# ఆరోగ్య శాఖ టెండర్లలో ఇష్టారాజ్యం



**క్రైం కౌంటర్ న్యూస్ మే 21:** ఆరోగ్య శాఖలో అవినీతి అంతా ఇంతా కాదు. మందుల కొనుగోళ్లు.. వైద్య పరికరాల కొనుగోళ్లు.. బిల్లుల చెల్లింపులు.. చివరికి టెండర్ ప్రక్రియలోనూ అధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ముఖ్యంగా 'ఢిల్లీ డీల్స్' అధికారి అవినీతి దాహానికి అడ్డూఅదుపు లేకుండా పోతోంది. ఆరోగ్య శాఖ పిలిచే ప్రతి టెండర్‌లోనూ 'నాకేంటి' అన్న ధోరణిలో వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న సంజీవని, సిటిజన్ హెల్త్ స్క్రీనింగ్, పాపులేషన్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టులలోనూ చేతివాటం ప్రదర్శిస్తున్నారు. కొన్ని టెండర్లలో ముందుగానే కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుని వాటికి అనుగుణంగా టెండర్ నిబంధనలు రూపొందించడం, వాటికే టెండర్ వచ్చేలా ఒత్తిడి చేయడం సదరు అధికారికి అలవాటుగా మారింది. ఈ మధ్యకాలంలో ఆరోగ్య శాఖలో ఐటీ సేవలపై ఢిల్లీ డీల్స్ అధికారి కన్ను పడింది. ఐటీ పేరుతో కోట్లు లూటీ చేసేద్దామని స్కెచ్ వేశారు. ముఖ్యంగా ఎన్‌హెచ్‌ఎం (నేషనల్ హెల్త్ మిషన్)లో ఐటీ సేవలు చాలా కీలకం. ఆశా వర్కర్ దగ్గరి నుంచి పీహెచ్‌సీ వైద్యుల వరకూ ప్రతి ఒక్కరికి ఒక యాప్ ఉంటుంది. ఆ యాప్ ద్వారానే వారు కీలకమైన నివేదికలు ఎన్‌హెచ్‌ఎంకు పంపిస్తుంటారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ఏ సర్వే చేపట్టినా యాప్‌ల ద్వారా నివేదికలు తెప్పించుకుంటుంది. ఎన్‌హెచ్‌ఎంలో దాదాపు 40 యాప్‌ల వరకూ ఉపయోగిస్తున్నారు. ఈ యాప్‌లను నిర్వహించేందుకు ఒక ఐటీ కంపెనీని టెండర్ ప్రక్రియ ద్వారా ఐదేళ్ల క్రితం ఎంపిక చేశారు. ఈ ఏడాది జనవరిలో ఆ టెండర్ గడువు పూర్తయింది. ఇప్పుడు మళ్లీ టెండర్లు ఆహ్వానించి కొత్త ఐటీ కంపెనీని ఎంపిక చేసి, యాప్‌ల నిర్వహణ బాధ్యతను అప్పగించాలి. ఢిల్లీ డీల్స్ అధికారి కన్ను దీనిపై పడింది. ఐటీ కార్యకలాపాలు, డేటా కలెక్షన్‌పై దృష్టిపెట్టారు. వారానికి రెండు సార్లు వీడియో కాన్ఫరెన్స్‌లు, రోజు కోసారి టెలీకాన్ఫరెన్స్‌లు నిర్వహించడం, రోజువారీ డేటా ఇవ్వడంటూ ఆశా వర్కర్ దగ్గర నుంచి వైద్యులు, డీఎంహెచ్‌వోలు చివరికి హెచ్‌వోడీల వరకూ ఒత్తిడి చేస్తున్నారు. అడిగిన డేటా ఇవ్వకపోతే వారికి తిట్లదండకం తప్పదు. గత ఏడు నెలల నుంచి ఆరోగ్య శాఖలో ఇదే తంతు. ఇదంతా అస్మదీయ ఐటీ కంపెనీలను ఆరోగ్య శాఖలోకి తీసుకురావడానికే అన్న విషయం ఇప్పుడు బహిర్గతమైంది. ఎన్‌హెచ్‌ఎం ఐటీ టెండర్ల విలువ రెండింతలు చేశారు. ప్రస్తుతం ఎన్‌హెచ్‌ఎం ఐటీ సేవలకు నెలకు రూ.23 లక్షలు చెల్లిస్తోంది. అంటే.. ఏడాదికి రూ.2.76 కోట్లు. ఆ మొత్తాన్ని ఢిల్లీ డీల్స్ అధికారి ఏకంగా రూ.5 కోట్లకు పెంచారు. ఈ టెండర్‌ను అస్మదీయ కంపెనీకి అప్పగించాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.

**ఉన్నతాధికారులపై తిట్లదండకం**

ఎన్‌హెచ్‌ఎంలో ఐటీ సేవల కోసం ఆరోగ్యశాఖ కమిషనర్ విన్నపం మేరకు ఏపీటీఎస్(ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ సర్వీసెస్) టెండర్లు ఆహ్వానించింది. మే మొదటి వారంలో పిలవగా నాలుగు కంపెనీలు బిడ్లు వేశాయి. ఇందులో ప్రస్తుతం ఐటీ సేవలు అందిస్తున్న కంపెనీతో పాటు ఢిల్లీ డీల్స్ అధికారి అస్మదీయ ఐటీ కంపెనీ కూడా ఉన్నాయి. మూడు కంపెనీలు అర్హత సాధించాయి. ఆ అధికారి అస్మదీయ కంపెనీ మాత్రం డిస్‌క్వాలిఫై అయింది. ఈ విషయం తెలియగానే ఆయన ఆగ్రహం చెందారు. ఆరోగ్య శాఖ కమిషనరేట్‌లో ఉన్నతాధికారులందరిపై ఒక రౌండ్ తిట్లదండకం అందుకున్నారు. ఏపీటీఎస్ అధికారులతో మాట్లాడి అస్మదీయ కంపెనీకి అర్హత కల్పించాలని కోరారు. ఏపీటీఎస్లో ఉన్న కీలక అధికారి దీనికి అంగీకరించలేదు. అయినా, టెండర్లు రద్దు చేయాలని ఒత్తిడి చేస్తున్నారు.

మూడోసారి టెండర్ ముఖ్యమంత్రి చంద్రబాబు పాపులేషన్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టిపెట్టారు. ఇందులో ఆరోగ్య శాఖ కీలక బాధ్యతలు నిర్వహిస్తోంది. ప్రజలు ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లల్ని కనాలని ప్రచారం చేసే బాధ్యత ఆరోగ్య శాఖకు అప్పగించారు. ఈ దిశగా గ్రామాలు, గిరిజన ప్రాంతాలు, పట్టణాల్లో మహిళలను ప్రోత్సహించి, వారిలో అవగాహన కల్పించే బాధ్యతను ఆరోగ్య శాఖ ఒక ప్రైవేటు కంపెనీకి అప్పగించాలని ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసింది. సదరు కంపెనీ సోషల్ మీడియా, ఇతర సామాజిక మాధ్యమాల్లోనూ మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఈ టెండర్లను కూడా ఏపీటీఎస్కు అప్పగించారు. టెండర్ పిలవక ముందే ఢిల్లీ డీల్స్ అధికారి ఢిల్లీకి చెందిన ఐటీ కంపెనీతో మాట్లాడుకున్నారు. టెండర్లలో సదరు కంపెనీ అర్హత సాధించలేదు. దీంతో టర్నోవర్‌ను మూడుసార్లు తగ్గించారు. తొలుత రూ.8 కోట్లు టర్నోవర్ పెట్టారు. దానిని రూ.4కోట్లకు తగ్గించారు. అయినా సదరు కంపెనీ అర్హత సాధించలేదు. దీంతో ఇప్పుడు టర్నోవర్‌ను రూ.1.5 కోట్లకు తగ్గించారు. ఇప్పటి వరకూ రెండుసార్లు టెండర్లు రద్దు చేసి తాజాగా మూడోసారి టెండర్ పిలిచారు.

# కాలుష్య కారక పరిశ్రమలు పాటించాల్సిందే

**క్రైం కౌంటర్ న్యూస్ మే 21:** దేశ పురోగతికి పరిశ్రమలు ఎంత ముఖ్యమో.. ప్రజల ఆరోగ్యం, పర్యావరణాన్ని కాపాడుకోవడమూ అంతే ముఖ్యమని డిప్యూటీ సీఎం, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. బుధవారం మంగళగిరిలోని క్యాంప్ ఆఫ?సలో కా లుష్య నియంత్రణ మండలి ఉ న్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. కొన్ని పరిశ్రమ లు కేవలం లాభాల కోసం నిబంధనలను పక్కనపెట్టి జనావాసాల మధ్య కాలుష్యాన్ని వెదజల్ల డం సరికాదన్నారు. పరిశ్రమలు గ్రీన్ బెల్ట్ ఏర్పా టు చేసుకోవాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలను ఉల్లంఘించే పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మైనింగ్ పేరుతో పేలుళ్లు చేయడం వల్ల నివాస గృహాలు బీటలుబారి ఇబ్బందులు తలెత్తుతున్నాయనే ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. పర్యావర ణ ప్రమాణాలను అన్ని మైనింగ్ సంస్థలూ కచ్చితంగా పాటించాల్సిందేనన్నారు. "కాలుష్య తనిఖీలు మొక్కుబడిగా మారకూడదు. క్షేత్రస్థాయి తనిఖీలకు వెళ్లినప్పుడు బాధితులను కూడా కమిటీలో భాగస్వాములను చేయాలి. శబ్ద కాలుష్య నియంత్రణపై సుప్రీంకోర్టు మార్గదర్శకాలను కచ్చితం గా పాటించాలి. మతపరమైన, సాంస్కృతికపరమైన కార్యక్రమా ల పేరుతో ఇతరుల ప్రశాంతత కు భంగం కలిగించే హక్కు ఎవరికీ లేదు. శబ్ద కాలుష్య నియంత్రణ విషయంలో పరిశ్రమలు, సంస్థలు, ప్రార్థనా మందిరాలు నిబంధనలను కచ్చితంగా పాటించాలి. ఇందులో ఎవరికీ మినహాయింపులు లేవు" అని స్పష్టం చేశారు. 'వైట్ కేటగిరి పరిశ్రమలు కూడా కాలుష్యం వెదజల్లుతున్నాయని తెలిపా రు. "బయటకు అస్సలు కాలుష్యం వెదజల్లని పరిశ్రమలుగా చెప్పుకొంటూ.. ఆర్గానిక్ వేస్ట్, రసాయన వ్యర్థాలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. దీనిపై నెల్లూరు నుంచి ఫిర్యాదులు



అందుతున్నాయి." అని పవన్ తెలిపారు. గోస్తనీ నది కాలుష్యం బారిన పడిందని, వేంద్ర గ్రామంలో సేకరించిన నీటి నమూనాల్లో బయోలాజికల్ ఆక్సిజన్ డిమాండ్ 15ఎంఎల్/1కి చేరిందని ఆందోళన వ్యక్తం చేశారు.

**తాగునీటి నాణ్యతపై ఫోకస్**

తాగునీటి నాణ్యతను పెంచడానికి, ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రతీ పంచాయతీలో ఉన్న ఫిల్టర్‌బెడ్లను నెలరోజుల్లో శుభ్రం చేయాలని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో జల్‌జీవన్ మిషన్ పనుల పురోగతిపై సమీక్షించా రు. ఫ్లోరైడ్ ప్రమాదకర స్థాయిలో ఉన్న ప్రాంతాల్లో తాగునీటిని మాత్రమే కాకుండా, గృహ అవసరాలకు సరఫరా చేసే నీటిని పూర్తి శుద్ధి చేసి సరఫరా చేయాలని సూచించారు. విద్యార్థుల వసతి గృహాల్లో తాగునీటి నాణ్యతకు ఎఫ్‌టీకే కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు.

# 1162 మెగావాట్ల సామర్థ్యంతో 228 ఫీడర్ లెవెల్ ప్రాజెక్టులు



**క్రైం కౌంటర్ న్యూస్ మే 21:** రాష్ట్రంలో 1,162 మెగావాట్ల సామర్థ్యంతో 228 ఫీడర్ లెవెల్ సోలరైజేషన్ ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. పీఎం కుసుమ్ పథకంలో సాగుతున్న ఈ పనులను ఈ ఏడాది డిసెంబరు నాటికి పూర్తి చేయాలని సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అధికారులను ఆదేశంచారు. వెలగపూడి సచివాలయం నుంచి డిస్కంల సీఎండీలు లోతేటి శివశంకర్, పృధ్వీతేజ్ ఇమ్మడి, పి.పుల్లారెడ్డి, నెడ్‌క్యాప్ ఎండీ కమలాకర్‌బాబుతోపాటు రాష్ట్రంలోని డిస్కంల ఎస్‌ఈలు, ప్రాజెక్టు డెవలపర్స్‌తో ఫీడర్ లెవల్ సోలరైజేషన్ ప్రాజెక్టుల పురోగతిపై బుధవారం విజయానంద్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పీఎం-కుసుమ్ పథకం తీసుకొచ్చిందని, దాని కింద ఏపీసీపీడీసీఎల్, ఏపీఈపీడీసీఎల్, ఏపీఎ?సపీడీసీఎల్, కుప్పం రెస్కో పరిధిలో అమలువుతున్న ఫీడర్ లెవల్ సోలరైజేషన్ పురోగతిని సమావేశంలో సమీక్షించారు. భూసేకరణ, సివిల్ పను లు, మెటీరియల్ ప్రొక్యూర్‌మెంట్, సెంట్రల్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ విడుదలకు అవసరమైన అర్హతల పురోగతిపై చర్చించారు. వ్యవసాయ రంగానికి పగటిపూట నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం సౌర విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించే కీలక పునరుత్పాదకత ఇంధన కార్యక్రమం పీఎం కుసుమ్ అని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో పీఎం-కుసుమ్ కాంపోనెంట్ కింద 1,162.80 మెగావాట్ల సామర్థ్యంతో 228 ఫీడర్ లెవల్ సోలరైజేషన్ ప్లాంట్లు అమలులో ఉన్నాయని తెలిపారు. ప్రాజెక్టులను గడువులోగా పూర్తి చేసేందుకు సివిల్ పనులు, మెటీరీయల్ మొబలైజేషన్‌ను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టుల అమలుపై వారానికి ఒకసారి సమీక్ష నిర్వహించాలని, పెండింగ్ ఉన్నవాటిని వేగంగా పరిష్కరించాలని, డిస్కంలు, డెవలపర్ల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయాలని ఆదేశించారు.




# భౌగోళిక రాజకీయ పరిస్థితులే కారణం

**క్రైం కౌంటర్ న్యూస్ మే 21:** భౌగోళిక రాజకీయ పరిస్థితులు ప్రపంచ దేశాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని, సామాన్య ప్రజల జీవితాలు తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతున్నాయని సీఎం చంద్రబాబు అన్నారు. ఇలాంటి సమయంలో 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' లాంటి సంస్థలు ప్రజలను ఒత్తిడి నుంచి దూరం చేసేందుకు అత్యుత్తమ సేవలందిస్తున్నాయని తెలిపారు. ఒత్తిడిని ఎదుర్కొని సమర్థవంతంగా జీవించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. దానికి ఆర్ట్ ఆఫ్ లివింగ్ వంటి సంస్థలే మార్గనిర్దేశం చేస్తున్నాయన్నారు. శ్రీరవిశంకర్ గురూజీ జన్మదినోత్సవం సందర్భంగా బెంగళూరులో బుధవారం జరిగిన 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' ఫౌండేషన్ 45వ వార్షికోత్సవంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఆర్ట్ ఆఫ్ లివింగ్ వార్షికోత్సవంలో కేవలం ఓ సీఎంగా ఇక్కడికి రాలేదు. ఓ భారతీయుడిగా, గురూజీ బోధనలను అనుసరిస్తున్న వ్యక్తిగా వచ్చాను. రవిశంకర్ కేవలం ఆధ్యాత్మికతను బోధించే గురువు కాదు. శాంతిసామరస్యాలను చాటిచెప్పే ప్రపంచ మానవుడు. హింస లేని సమాజం, ఒత్తిడి లేని మనుషులు అనే అంశాన్ని సాధించాలని దశాబ్దాలుగా బోధిస్తూ మానవాళికి గొప్ప సేవ చేస్తున్నారు." అని పేర్కొన్నారు. గ్రామాల నుంచి అంతర్జాతీయ స్థాయి సంస్థల వరకు, అనిశ్చితి నెలకొన్న కొలంబియా ప్రాంతాల వరకు 'చర్చలు' అనే శాంతి మార్గం ద్వారా మార్పులు తెచ్చిన ఘనత రవిశంకర్‌దని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సామాన్య ప్రజలతోపాటు అంతర్జాతీయ సంస్థల విశ్వాసాన్ని గెలుచుకున్న ఆధునిక యుగపు ఆధ్యాత్మికవేత్త రవిశంకర్ అని కొనియాడారు. 45 ఏళ్ల క్రితం హ్యాపీ హ్యూమన్ బీయింగ్.. స్ట్రెస్ ఫ్రీ సొసైటీ లక్ష్యంతో ప్రారంభమైన ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆ తర్వాత సురక్షిత తాగునీరు, నదుల ప్రక్షాళన, మహిళా స్వయం సమృద్ధి, విలువలతో కూడిన విద్య లాంటి రంగాల్లో ప్రజలకు సేవలందిస్తుండటం అభినందనీయమన్నారు. గతంలో తాను కూడా ప్రజాప్రతినిధులు, అధికారులకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షణ తరగతులు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రపంచంలో ఉండే హిందువులంతా ఒక్కసారైనా తిరుపతి శ్రీవారిని దర్శించుకోవాలని సీఎం సూచించారు. ప్రపంచస్థాయి మౌలిక సదుపాయలను రాష్ట్రంలో కల్పిస్తున్నామని, దాని ఫలితంగా పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని చంద్రబాబు తెలిపారు. ఏపీ సమీకృత అభివృద్ధి సాధించాలన్నదే తన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్లోబల్ ఎకానమీలో ఏపీని కీలక రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. స్పేస్, డ్రోన్, డేటా సెంటర్లు పెద్ద ఎత్తున ఏపీలో ఏర్పాటవుతున్నాయని తెలిపారు. అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు.

# గంగమ్మ సేవలో ముఖ్యమంత్రి



**క్రైం కౌంటర్ న్యూస్ మే 21:** చిత్తూరు జిల్లా కుప్పంలో బుధవారం ప్రసన్న తిరుపతి గంగమాంబ జాతర వైభవంగా జరిగింది. ఆలయంలో విశ్వరూపంలో దర్శనమిచ్చిన గంగమ్మ సేవలో ముఖ్యమంత్రి చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు పాల్గొన్నారు. ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలను సమర్పించారు. ఉదయం 11 సమయంలో ఆలయం వద్దకు వచ్చిన సీఎం దంపతులకు అర్చకులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారికి చంద్రబాబు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్రం, ప్రజలు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మొక్కుకున్నారు. ఆలయంలో సుమారు అరగంట సమయం గడిపారు. మధ్యాహ్నం 2.45 గంటలకు హెలికాప్టర్‌లో బెంగళూరు విమానాశ్రయానికి బయలుదేరి వెళ్లారు. కుప్పం గంగమ్మ విశ్వరూప దర్శనం చేసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు.. శాంతిపురం మండలం కడపల్లె వద్ద గల స్వగృహానికి తిరుగు ప్రయాణమయ్యారు. మార్గంమధ్యలో తంజమ్మ కొట్టాలు వద్ద రోడ్డు పక్కన విక్రయిస్తున్న తాటిముంజెలను చూసి ఆగారు. కారు దిగి వెళ్లి లేలేత తాటిముంజెలు కొట్టించుకుని తిన్నారు. రుచిగా, చల్లగా ఉన్నాయంటూ ముంజెల విక్రేతలను మెచ్చుకున్నారు. వారి కుటుంబ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. వారితో గ్రూప్ ఫొటో దిగారు. నగదు చెల్లించాక ఇంటికెళ్లిన చంద్రబాబు.. తాటి ముంజెలు తిన్న అనుభవాన్ని ఫొటోతో సహా ఎక్స్‌లో పోస్టు చేశారు. 'కల్తీ లేదు.. కార్బైడ్ లేదు.. పురుగు మందుల గోల లేదు.. మా కుప్పం ప్రజల మనసులాంటి స్వచ్ఛమైన, చల్లనైన తాటి ముంజెలు రోడ్డు పక్కన ఆగి తింటుంటే ఎంతో హాయిగా ఉంది. మన గ్రామీణ ఆహార ఉత్పత్తులను మించింది ఏముంటుంది!' అంటూ ఆ పోస్టులో సీఎం వర్ణించారు.

# సినిమా



## హీరో వేణు కామెంట్స్ వైరల్

1999లో స్వయం వరం అనే సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాడు తొట్టెంపూడి వేణు. మొదటి సినిమతోనే మంచి సాలిడ్ హిట్ అందుకున్నాడు. హీరో గానూ ఫుల్ మార్కులు కొట్టేశాడు. ఆ తర్వాత కూడా మనసుపడ్డాను కానీ, చిరునవ్వుతో, వీడెక్కడి మొగుడండి?, హనుమాన్ జంక్షన్, కళ్యాణ రాముడు, పెళ్ళాం ఊరెళితే, ఖుషీ ఖుషీగా, చెప్పవే చిరుగాలి, సదా మీ సేవలో, అల్లరే అల్లరి, బహుమతి, గోపి గోపిక గోదావరి ఇలా పలు హిట్ సినిమాల్లో నటించాడు వేణు. రాజేంద్రప్రసాద్ తరహాలోనే కామెడీ హీరోగా తెలుగు ఆడియెన్స్ కు బాగా చేరువయ్యాడు. ఓ వైపు హీరోగా సినిమాలు చేస్తూనే వెంకటేష్ చింతకాలయ రవి, ఎన్టీఆర్ దమ్ము లాంటి సినిమాల్లో సహాయక నటుడిగానూ మెప్పించాడు వేణు. అయితే 2013 తర్వాత ఇండస్ట్రీకి పూర్తిగా దూరమైపోయాడు వేణు. చేసిన సినిమాలన్నీ ఫెయిల్ అవ్వడంతో కొద్దిగా గ్యాప్ తీసుకున్నాడు. అయితే 2022లో రామారావు ఆన్ డ్యూటీ సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చాడీ ట్యాలెంటెడ్ హీరో. మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన ఈ సినిమాలో ఆయన  సీఐ మురళి అనే పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించాడు. సినిమాలో వేణుకు స్క్రీన్ స్పేస్ బాగానే దక్కినప్పటికీ రిజల్ట్ మాత్రం దెబ్బేసింది. రామారావు ఆన్ డ్యూటీ సినిమా బాక్సాఫీస్ వద్ద ఘోర పరాజయాన్ని చవిచూసింది.  దీంతో తన రీఎంట్రీ ఘనంగా ప్రారంభించాలనుకున్న వేణు బాగా నిరాశ చెందాడు.అయితే రామారావు ఆన్ డ్యూటీ సినిమాపై ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేశాడు వేణు తొట్టెంపూడి. ఆ చిత్ర దర్శకుడు, నిర్మాత తనను ఇబ్బంది పెట్టడం వల్లే తనకు ఇష్టం లేకపోయినా, మొహమాటానికి పోయి ఆ పాత్ర చేయాల్సి వచ్చిందని షాకింగ్ విషయం బయట పెట్టాడు' నిజానికి నేను చాలా కాలం తర్వాత వెండితెరపైకి వస్తున్నప్పుడు చాలా బెటర్ క్యారెక్టర్‌తో రావాలని ప్లాన్ చేసుకున్నాను. కానీ రామారావు ఆన్ డ్యూటీ  సినిమా దర్శకుడు, నిర్మాత నన్ను తీవ్రంగా పెట్టారు. నాకు ఆ పాత్ర చేయడం అస్సలు ఇష్టం లేదు. అయినా కేవలం మొహమాటానికి పోయి ఓకే అనాల్సి వచ్చింది. ఒక్కోసారి ఇండస్ట్రీలో ఇలాంటి మొహమాటాల వల్ల సినిమాలు చేయాల్సి వస్తుంది. మూవీ సక్సెస్ అయితే ఒకే. ఫలితం తేడా కొడితే కెరీర్ మళ్లీ వెనక్కి అడుగు వేస్తుంది' అని వేణు చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి.



# పచ్చ యాలకులు, నల్ల యాలకులు..

భారతీయ వంటకాల్లో మసాలా దినుసులకు ఎంతో ప్రాధాన్యత ఉంది. అందులోనూ 'యాలకులు' అనగానే మనకు వెంటనే నోరూరించే స్వీట్లు, ఘుమఘుమలాడే బిర్యానీలు గుర్తుకు వస్తాయి. ఆహారానికి మంచి ఫ్లేవర్‌ను ఇవ్వడంలో యాలకులను మించిన సుగంధ ద్రవ్యం మరొకటి లేదు. అయితే యాలకుల్లో మనం ప్రధానంగా రెండు రకాలను చూస్తుంటాం. ఒకటి లేత ఆకుపచ్చ రంగులో ఉండే చిన్న యాలకులు  మరొకటి నలుపు లేదా ముదురు గోధుమ రంగులో ఉండే పెద్ద యాలకులు  ఈ రెండూ యాలకుల జాతికే చెందినప్పటికీ, వీటి రుచులు, గుణాలు ఆరోగ్య ప్రయోజనాల్లో చాలా వ్యత్యాసం ఉంటుంది. ఆ తేడాలు ఏమిటో ఇప్పుడు వివరంగా చూద్దాం.

రంగు పరిమాణంలో తేడాలు: పచ్చ యాలకులు పరిమాణంలో చాలా చిన్నవిగా, ఆకుపచ్చ రంగులో అందంగా ఉంటాయి. వీటి పైపొర చాలా పలుచగా ఉంటుంది, లోపల చిన్న చిన్న నల్లని గింజలు ఉంటాయి. నల్ల యాలకులు అలా కాదు, ఇవి పరిమాణంలో కాస్త పెద్దవిగా, లావుగా ఉంటాయి. ఇవి ముదురు గోధుమ రంగు లేదా నలుపు రంగులో ఉండి, చాలా గరుకైన మందపాటి పైపొరను కలిగి ఉంటాయి.

రుచి, సువాసనలో వ్యత్యాసం: పచ్చ యాలకుల రుచి కొద్దిగా తీపిగా ఉండి, ఘాటైన మనసుకు ఆహ్లాదాన్నిచ్చే సుగంధభరితమైన వాసనను వెదజల్లుతాయి. కానీ నల్ల యాలకులు కొంచెం ఘాటుగా, ఒక విధమైన పొగ వాసనతో కూడిన గాఢమైన సువాసనను కలిగి ఉంటాయి. వంటకాల్లో వీటి వాడకం ఎలా ఉంటుంది?: పచ్చ యాలకులను సాధారణంగా తీపి పదార్థాలలో (స్వీట్స్) ఎక్కువగా ఉపయోగిస్తారు. పాయసం, ఖీర్, హల్వా, రకరకాల మిఠాయిలు, అలాగే ప్రతిరోజూ తాగే టీ పాలలో మంచి ఫ్లేవర్ కోసం వీటిని వాడుతారు. ఇవి ఆహారానికి అద్భుతమైన సువాసనను,





కొద్దిపాటి తీపిని అందిస్తాయి. మరోవైపు నల్ల యాలకులను మసాలా వంటకాల్లో, ఘాటైన రుచి అవసరమైన కూరల్లో వాడుతారు. బిర్యానీ, పులావ్, దాల్ మఖానీ, నాన్-వెజ్ కూరలు గ్రేవీ కర్రీలలో వీటికి మొదటి ప్రాధాన్యత ఇస్తారు. ఇది వంటకాలకు చాలా విలక్షణమైన మసాలా రుచిని ఇస్తుంది.

ఆరోగ్య ప్రయోజనాలు ఔషధ గుణాలు: చిన్న యాలకులు (పచ్చ యాలకులు) జీర్ణక్రియను మెరుగుపరచడంలో అద్భుతంగా పనిచేస్తాయి. భోజనం తర్వాత వీటిని నమలడం వల్ల నోటి దుర్వాసన పోయి, ఇది ఒక మంచి న్యాచురల్ మౌత్ ఫ్రెషనర్‌గా ఉపయోగపడుతుంది. జలుబు, వికారం నుండి ఉపశమనం కలిగించడంలో కూడా ఇవి సాయపడతాయి. ఇక పెద్ద యాలకుల (నల్ల యాలకులు) విషయానికి వస్తే, ఇవి కూడా జీర్ణ వ్యవస్థను చురుకుగా ఉంచుతాయి. ముఖ్యంగా వీటిలోని వేడి చేసే గుణాలు జలుబు, దగ్గు, గొంతు నొప్పి లేదా గొంతులో గరగర వంటి సమస్యల నుండి వేగంగా ఉపశమనం కలిగిస్తాయి. శ్వాసకోశ సమస్యలకు ఇవి చాలా మేలు చేస్తాయని ఆయుర్వేదం చెబుతోంది.

ధర, లభ్యతలో తేడా: పచ్చ యాలకుల సాగు ఉత్పత్తికి ప్రత్యేక వాతావరణం అవసరం. వాటి ఉత్పత్తి పరిమితంగా ఉంటుంది కాబట్టి, పచ్చ యాలకులు మార్కెట్లో ఎప్పుడూ కాస్త ఖరీదైనవిగానే ఉంటాయి. నల్ల యాలకులు వాటితో పోలిస్తే కొద్దిగా తక్కువ ధరకు లభిస్తాయి. కాబట్టి వీటిని గరం మసాలా ప్యాకెట్లలో విరివిగా ఉపయోగిస్తుంటారు.


ఈ రెండింటిలో ఏది ఉత్తమం?: నిజానికి, ఈ రెండు రకాల యాలకులకు వేర్వేరు ప్రత్యేకతలు, ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. తీపి వంటకాలకు పచ్చ యాలకులు ప్రాణం పోస్తే, మసాలా వంటకాలకు నల్ల యాలకులు రుచిని అమాంతం పెంచుతాయి. ఆరోగ్య పరంగా చూస్తే రెండూ అద్భుతమైనవే. కాబట్టి ఈ రెండింటినీ ఒకదానితో ఒకటి పోల్చలేము. మనం చేసుకునే వంటకాన్ని బట్టి వంటగదిలో ఈ రెండింటికీ సమప్రాధాన్యం ఇవ్వడం  ఉత్తమం.

# బొప్పాయి కొనుగోలు చేసే ముందు ఈ విషయాలు గుర్తుపెట్టుకోండి

మార్కెట్‌లో కనిపించే నారింజ రంగు బొప్పాయిలన్నీ అసలైనవి కావు. సహజంగా పండిన బొప్పాయిలు సాధారణంగా పసుపు, ఆకుపచ్చ రంగుల మిశ్రమంతో ఉంటాయి. రసాయనికంగా పండించిన బొప్పాయిలు అసాధారణంగా అందంగా, మచ్చలు లేకుండా అంతా ఒకే రంగులో కనిపిస్తాయి. ఇవి ఆరోగ్యానికి చాలా హానికరం. చెట్టు మీద పండిన బొప్పాయి తొక్క ఎప్పుడూ పూర్తిగా నునుపుగా లేదా జిడ్డుగా ఉండదు. దానిపై చిన్న నల్లటి మచ్చలు ఉంటాయి. అదే కార్బైడ్‌లో పండించిన బొప్పాయి ఉపరితలం చాలా నునుపుగా ఉండి, పసుపు రంగులో పండు మొత్తం ఏకరీతిగా కనిపిస్తుంది. మోసపోకుండా ఉండటానికి కొనుగోలు చేసేటప్పుడు తొక్క ఆకృతిని జాగ్రత్తగా గమనించడం చాలా ముఖ్యం.

సహజంగా పండిన బొప్పాయికి దాని స్వంత తియ్యని సువాసన ఉంటుంది. కానీ రసాయనికంగా పండించిన బొప్పాయిలకు సహజమైన సువాసన ఉండదు. కొన్నిసార్లు చేదు వాసన కూడా వస్తుంది. అందువల్ల కొనే ముందు కాయ వాసన చూడటం మరొ ముఖ్యమైన చిట్కా. బొప్పాయి మెత్తదనాన్ని దాని గుంటలున్న వైపున తేలికగా నొక్కి పరీక్షించండి. సహజంగా పండిన బొప్పాయిలు అన్ని వైపులా సమానంగా మెత్తగా, రసవంతంగా ఉంటాయి. కృత్రిమంగా పండించిన బొప్పాయిలు బయట పసుపు రంగులో కనిపించినప్పటికీ, లోపల చాలా గట్టిగా ఉంటాయి. అందువల్ల అవి తినడానికి అంత రుచిగా ఉండవు. సహజంగా పండిన పండు కాండం, దాని చుట్టూ ఉండే భాగం సాధారణంగా కొద్దిగా మెత్తగా, ముడతలు పడి ఉంటుంది. ఒకవేళ బొప్పాయి పండు ప్రకాశవంతమైన రంగులో ఉండి, దాని కాండం చాలా గట్టిగా ఉంటే అది రసాయన ప్రక్రియ ద్వారా పండించబడిందని అర్థం చేసుకోవాలి. కృత్రిమంగా పండించిన పండు కాండం భాగం ఎప్పుడూ సహజంగా ఎండిపోదు.

బొప్పాయిని కోసినప్పుడు దాని గింజలు నల్లగా ఉండి, జెల్లీ లాంటి పొరతో కప్పబడి ఉంటే అది సహజమైన పండుగా గుర్తించాలి. కార్బైడ్‌తో పండించిన బొప్పాయి గింజలు సాధారణంగా తెల్లగా లేదా అపరిపక్వంగా ఉంటాయి. ఎందుకంటే ఆ పండు సహజంగా పోషణ పొందడానికి సమయం ఉండదు. గింజల రంగును చూడగానే అసలైనదానికి,



నకిలీదానికి మధ్య తేడా స్పష్టంగా తెలుసుకోవచ్చు. సహజంగా పండిన బొప్పాయి లోపలి భాగం ముదురు నారింజ రంగులో ఉండి, ప్రతి భాగం మెత్తగా, రసవంతంగా ఉంటుంది. కానీ రసాయనాలతో శుద్ధి చేసిన బొప్పాయిని కోసినప్పుడు, దాని లోపలి భాగం పాలిపోయి చాలా గట్టిగా ఉన్నట్లు కనిపిస్తుంది. ఈ రకమైన బొప్పాయి రుచి చప్పగా, ఏమాత్రం తీపి లేకుండా ఉంటుంది.  ప్రకారం కార్బైడ్ నుండి విడుదలయ్యే వాయువు శరీరానికి చాలా ప్రమాదం. ఇది జీర్ణ సమస్యలను కలిగిస్తుంది. కాబట్టి, కేవలం దాని రూపాన్ని చూసి కాకుండా దాని నాణ్యతను బట్టి సరైన బొప్పాయిని కొనుగోలు చేయండి. తద్వారా మీ కుటుంబాన్ని ఆరోగ్యంగా ఉంచుకోండి.

# హెల్తీగా ఉండాలంటే ఈ టిప్స్ పాటించాల్సిందే



సాంకేతిక విప్లవం పుణ్యమా అని ప్రస్తుతం ఇంట్లోనే ఉండి పని చేసే  వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ఆఫీసు వాతావరణానికి దూరంగా, మనకు నచ్చిన చోట కూర్చుని పని చేసే వెసులుబాటు ఉన్నప్పటికీ, దీని వల్ల శారీరక శ్రమ తగ్గిపోతోంది. గంటల తరబడి ఒకే చోట కూర్చుని ఉండటం, సమయానికి ఆహారం తీసుకోకపోవడం వంటి కారణాల వల్ల చాలామంది అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. ముఖ్యంగా బరువు పెరగడం, జీర్ణక్రియ మందగించడం వంటి సమస్యలు వర్క్ ఫ్రమ్ హోమ్ బాధితుల్లో ఎక్కువగా కనిపిస్తున్నాయి. మారుతున్న ఈ జీవనశైలికి అనుగుణంగా మన డైట్‌లో మార్పులు చేసుకోవడం ఇప్పుడు అత్యంత ఆవశ్యకం.

ఆహార రహస్యాలు మొదటిది 'అట్కిన్స్ డైట్'. దీనిని న్యూట్రిషన్ నిపుణుడు రాబర్ట్ అట్కిన్స్ రూపొందించారు. బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఒక గొప్ప మార్గం. ఇందులో ఏ ఆహార పదార్థాలు తీసుకోవాలో, ఏవి వద్దో స్పష్టమైన జాబితా ఉంటుంది. శరీరంలో ఇన్సులిన్ స్థాయిలను సమతుల్యం చేయడంలో ఇది కీలకంగా పనిచేస్తుంది. వర్క్ ఫ్రమ్ హోమ్ వల్ల కలిగే అనవసరపు ఆకలిని తగ్గించడానికి ఇది తోడ్పడుతుంది. ఇక రెండవది 'ఆయుర్వేద ఆహారం'. ప్రస్తుత కాలంలో పని ఒత్తిడి వల్ల చాలామంది బరువు పెరుగుతున్నారు. ఈ డైట్ కేవలం ఆహారంపైనే కాకుండా మానసిక స్థితిపై కూడా దృష్టి పెడుతుంది. శరీరంలోని ఎనర్జీలను బ్యాలెన్స్ చేస్తూ తీపి, పులుపు, వగరు వంటి షడ్రుచుల సమ్మేళనంతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం దీని ప్రత్యేకత.

వెజిటేరియన్ డైట్ మరో అద్భుతమైన మార్గం 'వెజిటేరియన్ డైట్'. శాఖాహారంలో ఉండే పీచు పదార్థం (ఫైబర్) జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. గంటల తరబడి కూర్చుని ఉండటం వల్ల కలిగే మలబద్ధకం వంటి సమస్యలను ఇది నివారిస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ప్రస్తుత పరిస్థితుల్లో శాఖాహారం తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సిన శక్తి అందుతూనే బరువు అదుపులో ఉంటుంది. వీటితో పాటు పని మధ్యలో చిన్నపాటి విరామాలు తీసుకుంటూ నీరు పుష్కలంగా తాగడం అలవాటు చేసుకోవాలి. ఆహార నియమాలు పాటిస్తూనే రోజూ కొంత సమయం శారీరక శ్రమకు కేటాయించడం వల్ల వర్క్ ఫ్రమ్ హోమ్ లైఫ్ స్టైల్‌ను మరింత ఆరోగ్యకరంగా మార్చుకోవచ్చు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.